



నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

శుక్రవారం 18-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 156 రూ॥ 6.00





ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# నిశ్శబ్ద పని వీరుడు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## ఆర్భాటాలకు తావివ్వని మాజీ యుద్ధ పైలట్













చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


▸పబ్లిసిటీకి ఆమడదూరం.. పనిలో ఫలితానికే ప్రాధాన్యం

* రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ

# నల్గొండ జిల్లాలో "ఉత్తమ్ కొలువుల యజ్ఞం"

## గ్రామీణ యువత ముంగిటకే కార్పొరేట్ కొలువులు

- అలసత్వాన్ని ఏమాత్రం సహించని "జీరో టాలరెన్స్" విధానం
- పబ్లిసిటీకి ఆమడదూరం.. పనిలో ఫలితానికే ప్రాధాన్యం
- అందుకే పాలన ఇతరులకు ఆదర్శం
- పరుగులు పెడుతున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులు



- వేగం పుంజుకున్న దేవాదుల ప్రాజెక్టు పనులు
- డిసెంబర్ 2027 నాటికి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి లక్ష్యం
- సాగునీటి, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పనితీరు

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**హైదరాబాద్, నేటిధాత్రి:**

రాజకీయాల్లో ప్రచార ఆర్భాటాలు, పబ్లిసిటీ స్టంట్లు సర్వసాధారణం అయిన నేటి రోజుల్లో.. ఎటువంటి హడావుడి లేకుండా, నిశ్శబ్దంగా ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా దూసుకుపో తున్నారు తెలంగాణ సాగునీటి, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారత వైమానిక దళంలో దేశ సరిహద్దులను కాపాడే మిగ్ యుద్ధ విమాన పైలట్‌గా పనిచేసిన ఆయన, నాటి సైనిక క్రమశిక్షణ, సమయపాలన, నిజాయతీ, మరియు నిబద్ధతను నేడు ప్రజా పరిపాలనలో అక్షరాలా అమలు చేస్తున్నారు.కేవలం సచివాలయానికో లేదా హైదరాబాద్‌లోని ఉన్నత స్థాయి సమీక్షలకో పరిమితం కాకుండా, తన ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భరోసానిచ్చేందుకు ఆయన నడుం బిగించారు. నగరాల్లోని కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలను నేరుగా గ్రామీణ యువత ముంగిటకే తెస్తూ ఆయన నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒక నిశ్శబ్ద ఉపాధి విప్లవానికి తెరలేపాయి. ఒకవైపు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను గడువులోగా పూర్తి చేస్తూ రైతాంగానికి అండగా నిలుస్తూనే, మరోవైపు యువతకు ఉపాధి కల్పిస్తూ ఎటువంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా నిరంతరం పనిచేసుకుపోతున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సమర్థవంతమైన రాజకీయ ప్రస్థానంపై ప్రత్యేక కథనం..

తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఉమ్మడి నల్గండ జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నిర్వహిస్తు న్న మెగా జాబ్ మేళాలు అభినందనీయం. నిరుద్యోగుల పట్ల ఆయన చూపిస్తున్న చొరవ, నియోజకవర్గాల అభివఅద్ధిపై ఆయనకున్న నిబద్ధతకు ఇవి నిదర్శనంగా నిలుస్తున్నాయి.కోదాడలో సెప్టెంబర్ 19న మెగా జాబ్ మేళామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో

## కోదాడ మెగా జాబ్ మేళా కోసం వేగంగా పనులు




12లో



22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 18-09-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 156 రూ॥ 6.00





# Shunning publicity, prioritizing results

## A former fighter pilot who avoids fanfare

- Uttam's mission to secure jobs in Nalgonda district
- Bringing corporate jobs to the doorstep of rural youth

- A governance style that serves as a model for others
- Projects in the undivided Mahabubnagar district moving at a rapid pace
- Devadula project works gaining momentum
- Target set to complete the Palamuru-Rangareddy project by December 2027
- Record-breaking grain procurement
- A "zero-tolerance" policy that brooks no laxity
- The performance of Irrigation and Civil Supplies Minister Nalamada Uttam Kumar Reddy

**Hyderabad , NetiDhathri :**

In an era where political fanfare and publicity stunts are commonplace, Telangana's Irrigation and Civil Supplies Minister, Nalamada Uttam Kumar Reddy, is forging ahead with the sole objective of serving the people quietly and without commotion. Having served as a MiG fighter pilot in the Indian Air Force guarding the nation's borders—he now strictly upholds the military values of discipline, punctuality, honesty, and commitment in public administration. Moving beyond the confines of the Secretariat or high-level reviews in Hyderabad, he has taken up the initiative to secure the future of unemployed youth in his home district of undivided Nalgonda. The mega job fairs organized by him—bringing corporate job opportunities from cities directly to the doorsteps of rural youth—have ushered in a quiet employment revolution across the undivided district. Here is a special report on the effective political journey of Uttam Kumar Reddy, who works tirelessly and without fanfare to provide employment to the youth while simultaneously standing by the farming community and ensuring the timely completion of pending irrigation projects.

The mega job fairs being organized under the leadership of Telangana's Minister for Irrigation and Civil Supplies, N. Uttam Kumar Reddy, with the aim of providing employment to the unemployed youth of the undivided Nalgonda district, are truly commendable. These events stand as a testament to his initiative regarding the unemployed and his commitment to the development of the constituencies. Arrangements are underway for a massive mega job fair at the C.C. Reddy Convent (School) premises in Kodad on Saturday, September 19, initiated by Minister Uttam Kumar Reddy. Approximately 250 to 300 prominent companies have been invited to this mega job fair, with top-tier firms from the IT, pharma, manufacturing, banking, and service sectors participating. Prominent companies specializing in software development, Business Process Outsourcing (BPO), and technical support from IT hubs like Hyderabad and Bengaluru are participating. Also taking part are top-tier domestic healthcare networks (such as Apollo), leading pharmaceutical and biotechnology research firms, companies from the industrial corridors surrounding the erstwhile Nalgonda district, and manufacturers of electronics and automobile components. Leading private sector banks, financial service providers, insurance companies, major logistics firms, domestic e-commerce networks, and retail chain management organizations are also involved in this job fair. This event promises to be highly beneficial for unemployed youth from Kodad, Huzurnagar, Suryapet, the erstwhile Nalgonda district, and the neighboring Khammam district. Comprehensive plans have been put in place to ensure that candidates—ranging from those who have completed 10th grade, Intermediate, ITI, Polytechnic, and Degree courses to Engineering graduates—secure jobs suited to their qualifications. Minister Uttam Kumar Reddy has previously provided immense support to the unemployed by successfully organizing job fairs in Huzurnagar—in collaboration with Singareni Collieries and the Telangana Digital Employment Exchange—thereby creating employment opportunities for thousands of people. The Minister's personal directive to officials—ensuring seamless arrangements for registration, interviews, parking, and free meals for candidates attending the current Kodad job fair—demonstrate his deep sense of responsibility toward the public . Minister Uttam Kumar Reddy is being widely appreciated across the undivided Nalgonda district for his efforts in consistently organizing job fairs that provide assurance for the youth's future, going beyond mere infrastructure development. He has urged unemployed youth to make the most of this golden opportunity.

### Past Successful Job Melas

The mega job mela held in Huzurnagar under the leadership of Minister Uttam Kumar Reddy stands as a historic success in providing employment to unemployed youth from rural areas. It gained recognition as the largest rural employment fair ever conducted in the state. The Huzurnagar job mela received an overwhelming response from unemployed youth; over 40,000 young people from across the state registered online. More than 20,500 candidates attended in-person interviews during the two-day event. Due to the massive turnout of candidates, the mela had to be extended. Over 275 prominent local and national companies from various sectors—such as IT, pharma, e-commerce, manufacturing, Business Process Outsourcing (BPO), and biotechnology—participated in the event. Following the interviews, between 3,000 and 4,500 unemployed youths secured job opportunities and offer letters. This mega job mela was organized as a prestigious initiative through the collaborative efforts of the Industries Department's Telangana Digital Employment Exchange (DEET) and Singareni Collieries Company Limited (SCCL) under its Corporate Social Responsibility (CSR) program. Comprehensive arrangements—including free meals, drinking water, transportation, and parking facilities—were meticulously organized by the Singareni organization and local authorities to ensure the thousands of visiting candidates faced no inconvenience. The Huzurnagar Job Mela stands as a successful example of Minister Uttam Kumar Reddy's vision to provide employment by bringing IT and corporate sector companies directly to the regions where skilled rural youth reside—youth who often lack opportunities despite their education and capabilities.

### Background of the Job Mela Initiative

The idea to organize such mega job fairs in rural areas stemmed from Minister Uttam Kumar Reddy's awareness of the hardships faced by unemployed rural youth, as well as his sense of social responsibility and a strong socio-political commitment. While urban youth have easy access to major corporate companies and IT firms, he recognized that youth from rural and remote areas struggle to secure jobs in cities due to a lack of awareness and the absence of English-medium education. He initiated these job fairs with the philosophy: "If rural youth cannot reach corporate companies, then the companies must be brought directly to the rural youth." He believed there was a lack of a proper platform to bridge the gap between educated, unemployed youth and the recruitment needs of private industries. His primary vision was to create a unified platform that bridges the gap between industry demand and the talent of rural youth, facilitating interviews with hundreds of companies in a single day. During his ongoing interactions with local Congress leaders and residents—particularly those from rural areas in the Huzurnagar and Kodad constituencies—the urgent need to create employment opportunities for rural youth was brought to his attention. As a public representative, he considered it his responsibility to ensure a secure future for the youth. He was determined to provide rapid financial stability through employment to middle-class and impoverished families—especially those from SC, ST, BC, and minority communities—who had struggled greatly and incurred debts to educate their children. He emphasized that these job fairs were not merely recruitment drives but a social mission aimed at instilling hope in many underprivileged families who had invested heavily in their children's higher education. Uttam Kumar Reddy believes that the issue of unemployment cannot be resolved overnight or through a single job fair; rather, it requires sustained, systematic efforts. That is why, not content with the success achieved in Huzurnagar, the initiative has now been expanded to Kodad on an even larger scale. Minister Uttam Kumar Reddy was driven by the noble vision of creating employment opportunities for the youth by bringing the vast potential of the private sector directly to their doorstep and linking them with the necessary skills, rather than having them rely solely on government jobs.

### Accelerating Pending Projects

Uttam Kumar Reddy served the nation at its borders as a pilot of MiG-21 and MiG-23 fighter jets in the Air Force. The high standards of discipline, punctuality, integrity, and commitment expected of a fighter pilot are clearly reflected in his political career, particularly in his role as a minister. He demonstrates the same precision in completing projects as he did in the critical seconds of flying a fighter jet. He is fast-tracking work on pending projects by setting strategic deadlines. Although a firm deadline of March 2026 was set to fully complete long-pending projects like Kalwakurthy, Nettempadu, Bhima, and Koilsagar, the work could not be finished by then due to technical hurdles involving land acquisition, rehabilitation programs, and contractor performance. In recent high-level reviews conducted by Minister Uttam Kumar Reddy and Chief Minister Revanth Reddy, new timelines were established for the progress of these projects. The government is allocating special funds and accelerating the pace of work to complete the remaining tasks of these projects by March 2026. Repairs to pumping stations and rehabilitation works under the Mahatma Gandhi Kalwakurthy Lift Irrigation Scheme are currently proceeding rapidly. The project aims to make all its motors operational and bring the entire system to full functionality by June 2027 (with some pumping stations ready by March 2027); the government has specifically allocated ¹ 909 crore for this purpose. The Jawahar Nettempadu project aims to provide irrigation water to an additional 58,000 acres; ¹ 252 crore has been allocated for its pending works, and the land acquisition process is being expedited. ¹ 200 crore has been allocated for the Rajiv Bhima project and the Minister has directed officials to swiftly complete the remaining land acquisition. Work is underway on the Koilsagar project with an allocation of ¹ 185 crore, and land acquisition is nearing completion. Recognizing that delays in land acquisition were the primary reason for works not being completed by March 2026, the government approved a massive budget of ¹ 5,000 crore to clear land acquisition requirements for irrigation projects in the Palamuru region; the distribution of these funds is already being implemented on a district-wise basis in 'mission mode'.

### Palamuru-Rangareddy Project

Continuous field-level reviews are being conducted with the aim of completing the Palamuru-Rangareddy project by December 2027. Work on creating a 50 TMC water storage capacity across the Narlapur, Yedula, Vattem, and Karivena reservoirs—part of this lift irrigation scheme—has reached the final stage. Minister Uttam Kumar Reddy has issued strict directives to complete the project's main trunk infrastructure works by December 2026. The entire project, including the distribution canal network, is set to be completed and dedicated to the farmers of the Palamuru region by December 2027. Minister Uttam Kumar Reddy is personally monitoring the project's progress every month and taking stringent action against underperforming contractors, driving forward the ambitious goal of providing irrigation water to 26 lakh acres in the erstwhile Mahabubnagar district.

### Devadula Project

The Congress government, led by Minister Uttam Kumar Reddy and Chief Minister A. Revanth Reddy, has identified the J. Chokka Rao Devadula Lift Irrigation Scheme—which serves an ayacut of approximately 6 lakh acres—as a high-priority project and placed it on the fast track, aiming to make it fully operational within the next two years. A concrete roadmap has been prepared to fully complete this project—which has been pending for nearly two decades—within the next year to a year and a half (by December 2027). Approximately 87.70% to 91% of the work on the Devadula project has been completed so far. To accelerate the remaining works and clear pending contractor bills, the government recently released ¹ 194 crore in immediate funding. Funds from the ¹ 6,000 crore special package announced by the Chief Minister for irrigation projects are being utilized to resolve hurdles facing the Devadula project. Minister Uttam Kumar Reddy directed engineers to operate the available pumps at Devadula round-the-clock to mitigate the rainfall deficit in the state and ensure farmers do not face irrigation water shortages. The objective is to divert a maximum of 38.16 TMC of water from the Godavari River. The remaining works primarily involve canal lining, the distributary network, land acquisition, and obtaining forest department clearances. Collectors were issued strict instructions to ensure coordination between the Revenue and Irrigation departments so that farmers losing their land receive direct compensation without delay. The Minister clarified that the Devadula Phase-6 works would be completed by December 2028, thereby supplying Godavari waters to the Tungaturthi constituency in Suryapet district. Once this project becomes fully operational, it will provide reliable irrigation water to an ayacut of 5.57 lakh to 6 lakh acres—spanning approximately 10 districts including Hanumakonda, Warangal, Karimnagar, Jangaon, Yadadri-Bhuvanagiri, Suryapet, Siddipet, Medchal-Malkajgiri, Mulugu, and Jayashankar Bhupalpally—and supply drinking water to hundreds of villages.

### Discipline and Accountability

A "zero-tolerance" policy towards laxity is being enforced alongside military-style discipline during departmental reviews. Strict directives have been issued requiring Irrigation Department officials and engineers to reside at their assigned posting locations rather than limiting themselves to office-based operations. A culture of strict accountability has been instilled; officials found negligent in their duties face suspension rather than mere transfers (e.g., the suspension of EE Lakshman). To prevent the waste of public funds, transparent budget utilization is being promoted under the motto, "Every rupee must translate into water flowing in the fields." Strict regulations govern the utilization of the ¹ 10,820 crore capital expenditure allocated for irrigation projects, ensuring maximum transparency and directing funds solely toward creating new irrigation potential (ayacut).

### Record Results in Grain Procurement

Commitment to farmers' welfare and the Civil Supplies sector has been demonstrated through record-breaking progress in grain procurement. Effective planning led to a historic achievement in Telangana: a total grain production of 280 lakh metric tonnes within a single agricultural year—comprising 153.5 LMT during the Kharif season and 127 LMT during the Rabi season. The process of providing farmers with a bonus of ¹ 500 per quintal, in addition to the Minimum Support Price (MSP), has been streamlined. During periods of record-level water inflows, he effectively supervised flood management—much like an IAF control room operation—by holding continuous conferences with engineers to ensure that over 12,023 of the state's 34,740 tanks filled safely, while the remaining 9,100 tanks were maintained at 75–100% capacity. Thus, the strategic thinking and discipline he once employed as a fighter pilot confronting enemies at the border are now being dedicated by Uttam Kumar Reddy—in his capacity as a public representative and Minister—to the reconstruction of Telangana's irrigation projects and the welfare of the farming community.

### A Style of Quiet Diligence

In politics, we often see many leaders seeking massive publicity on social media and in the press for even minor tasks. However, Minister Nalamada Uttam Kumar Reddy's style is entirely different. Having served as a fighter pilot in the Indian Air Force, he carries the strategic composure and discipline required to fly a fighter jet into his political and administrative approach. His hallmark is quietly getting the job done—focusing on the work he believes in—without any fanfare or unnecessary commotion. This stands in contrast to many other ministers who constantly seek the limelight and create a stir with frequent press conferences. However, Uttam Kumar Reddy spends most of his time on reviews, field inspections, and clearing files. Rather than seeking publicity, he holds extensive, quiet meetings with officials to ensure the progress of projects. The hard work he put in behind the scenes—such as fast-tracking the Devadula project or securing funds for pending projects in Mahabubnagar—was never accompanied by political criticism or fanfare. As the Minister for Civil Supplies, he orchestrated the meticulous planning that led to a record procurement of approximately 280 lakh metric tons of grain—an unprecedented feat in Telangana's history. He accomplished tasks like preventing the exploitation of farmers at rice mills (under the guise of weight deductions) and establishing a seamless system for the Minimum Support Price (MSP) plus a ¹ 500 bonus, all without any publicity hype. He believes in the principle that "work should speak, not the person." He is organizing mega job fairs in Huzurnagar and Kodad to provide employment to thousands of rural youths. These events are conducted not as political rallies, but as a dedicated mission to create livelihood opportunities for the unemployed. By bringing corporate companies directly to the villages and arranging free food and accommodation for the youth, he has initiated a quiet revolution on a massive scale. Instead of wasting time responding to criticism from the opposition, he has focused entirely on the Irrigation and Civil Supplies portfolios under his charge. By staying well clear of controversies, he has succeeded—as a senior minister—in projecting a positive image of the government. This quiet administrative style and honest work ethic of Uttam Kumar Reddy are greatly benefiting Telangana's farming community and unemployed youth. Through his conduct, he is demonstrating that in a democracy, public welfare is far more important than the fanfare of publicity.



నిష్పక్షపాత వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 18-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 156 రూ॥ 6.00


# మితిమీరిన మిల్లర్ల తెలివి..కోరి కోరి పెట్టుకుంటున్న కొరివి!!




## నష్టాలు ఒట్టి మాట..మిల్లర్లకు ప్రతీది కాసుల మూట!?

- “పరం” కూడా వృధా కాదు..మిల్లర్లకు నష్టమనేదే లేదు.
- తాజాగా మిల్లర్ అసోసియేషన్ ఒక వీడియో విడుదల చేసింది.
- తవుడు టన్నుల కొద్ది వస్తుంది.
- అమ్ముకుంటేనే లక్షల ఆదాయం కనపడుతోంది.
- కిలో తవుడు మార్కెట్ లో రూ. 60 పలుకుతోంది.
- రైస్ బ్రాండ్ ఆయిల్ కంపెనీలు పెద్ద ఎత్తున తవుడు కొనుగోలు చేస్తున్నాయి.
- డైరీ ఫామ్స్ తవుడు కొనుగోలు చేస్తాయి.
- పాల దిగుబడి కోసం రైతు లు కొనుగోలు చేస్తారు.
- ఊక తో మిల్లర్లకు ఆదాయమే ఆదాయం.
- తెలంగాణ లో రియల్ వ్యాపారం విపరీతంగా పెరిగింది.
- గృహ నిర్మాణాలు సాగుతున్నాయి.
- ఎందుకు ఇటుకలు కావాలి.
- ఇటుక బట్టీలకు ఉనుక అవసరం.
- ఒకప్పుడు ఇటుక బట్టీలకు కట్టే ను వాడేవారు.
- కట్టే అందుబాటులో లేకపోవడంతో ఉనుక తోనే ఇటుకలు కాలుస్తున్నారు.
- ఉడిపి హోటల్లలో వంటలకు ఉనుకను వాడుతుంటారు.
- తెలంగాణ లో ఫార్మ పరిశ్రమ పెద్ద ఎత్తున పెరిగింది.
- ఫార్మా కంపెనీలు ఉనుక కొనుగోలు చేస్తాయి.
- నూక బీర్ల కంపెనీలకు సరఫరా చేస్తారు.
- ఇప్పుడు ఇథనాల్ కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి.
- మిగిలిన “పరం” పౌల్ట్రీ ఫామ్ లు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తాయి.
- ఇన్ని రకాల ఆదాయలు పొందుతూ అదనంగా బియ్యం అమ్ముకుంటున్నారు.
- వందల కోట్లు సంపాదించుకుంటున్నారు.
- అయినా అన్యాయమై పోతున్నామని మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు.
- ప్రభుత్వానికి చెల్లించాల్సిన బియ్యం ఎగ్గొడుతున్నారు.
- మిల్లింగ్ చార్జీలు రావడం లేదని సాకులు చెబుతున్నారు.
- ప్రభుత్వం ఇచ్చిన వడ్లతో వ్యాపారం చేసుకుంటున్నారు.
- బకాయిలు వసూళ్లు అనగానే తిరుగుబాటు చేస్తున్నారు.
- ఫిజికల్ వెరిఫికేషన్ అనగానే మిల్లులు మూసుకుంటున్నారు.
- హమాలీలను ముందు పెట్టి సానుభూతి పొందాలని చూస్తున్నారు.
- పదేళ్లుగా పంగ నామాలు పెడుతూనే ఉన్నారు.

**హైదరాబాద్, నేటిధాత్రి:**

అత్యాశ కొంపకు చేటు అని పెద్దలు ఊరికే అనలేదు. రాష్ట్రంలో మిల్లర్ల ఆశలు కూడా అలాగేవున్నాయి. మిల్లర్లు నష్టాల పాలయ్యామంటున్నారు. కాని అప్పుల పాలు కాలేదు. అప్పులు చేసి ఇబ్బందులు పడలేదు. అప్పుడు చెల్లించలేక నష్టాలు చూడడంలేదు. మరి నష్టాలు ఎందుకొచ్చాయి? ప్రభుత్వం మిల్లింగ్ చార్జీలు చెల్లించలేదంటున్నారు? మిల్లింగ్ చార్జీలు ప్రభుత్వం చెల్లించకుండా వుంటే ఇంత కాలం ఏం చేశారు? ఎందుకు ప్రశ్నించలేదు. ఎందుకు ఉద్యమాల బాట పట్టలేదు? మిల్లులు ఎందుకు అప్పుడే మూసేసుకోలేదు? ప్రభుత్వానికి అల్టిమేటం ఎందుకు జారీ చేయలేదు. మిల్లర్లకు ప్రభుత్వం మిల్లింగ్ చార్జీలు చెల్లించకపోయినా మిల్లర్లు వందల కోట్లు ఎలా సంపాదించుకున్నారు? వందల కోట్లు ప్రభుత్వానికి ఎందుకు బకాయిలు పడ్డారు. ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలు పిసరంత. కాని మిల్లర్లు చెల్లించాల్సిన బకాయిలు కొండంత? ఈ వ్యత్యాసం చాల పెద్దది. పదేళ్లుగా ప్రభుత్వం ఇచ్చిన వడ్లు తీసుకుంటున్నారు. అందులో నుంచి బియ్యం ప్రభుత్వానికి చెల్లించాల్సినంత చెల్లించకుండా ఎందుకున్నారు? వసూలు చేయకపోవడం ప్రభుత్వం తప్పా? మిల్లర్లు బియ్యం అమ్ముకొని సొమ్ము చేసుకోవడం తప్పా? అనేది కూడా తేలాల్సి వుంది. అయితే తాజాగా మిల్లర్ల సంఘం ఓ ఏఐ వీడియోనే మార్కెట్‌లోకి వదిలింది. దాని ప్రకారం మార్కెట్‌లో పెరిగిన ప్రతి వస్తువు ధరకు కారణం మిల్లులు మూతపడడమే కారణమని చెప్పుకొచ్చారు. మిల్లర్లు తమ నెత్తిని తామే కొరితో గోక్కున్నారు. ఇంత కాలం ప్రభుత్వం ఇచ్చిన బియ్యమే అమ్ముకున్నారు. బకాయిలు పడ్డారు. కోట్లు కూడబెట్టుకున్నారు? అనేది కనిపించేది. వినిపించేంది. కాని కాని ప్రభుత్వం ఇచ్చిన వడ్లు తీసుకొని బియ్యమే కాదు, ఇంకా చాల అమ్ముకున్నాం. వాటితో కూడా కోట్లు కూడబెట్టుకున్నామని చెప్పకనే చెప్పారు. బియ్యం మిల్లింగ్‌లో బియ్యంతో పాటు ఉప ఉత్పత్తులు కూడా వుంటాయని మిల్లర్లే స్వయంగా ఒప్పుకుంటున్నారు. అందుకు సంబంధించిన వీడియా విడుదల చేశారు. వడ్లు మిల్లింగ్ చేసినప్పుడు బియ్యంతోపాటు మిల్లర్లకు వచ్చే ఆదాయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. వడ్లు మిల్లింగ్ చేసినప్పుడు బియ్యం రావడంతో పాటు ఊనుక వస్తుంది. ఆ ఉనుకను మిల్లర్లు అమ్ముకుంటారు. ఉనుకను ఇటు బట్టీలకు, ఫార్మా కంపనీలకు, హెూటళ్లకు అమ్ముకుంటారు. దాంతో కొంత ఆదాయం మిల్లర్లకు వస్తుంది. అది పావలో పరకో కాదు. దానిని అమ్ముకోవడం వల్ల వేలల్లో ఆదాయం సమకూరుతుంది. ఏడాది పొడవునా అది లక్షల్లో ఆదాయాన్ని సమకూర్చుతుంది. అందులో ప్రభుత్వానికి చెల్లించేదేమీ వుండదు. దానికి లెక్కా పత్రం కూడా వుండదు. అది ఆదాయంగా మిల్లర్లు చెప్పుకోరు. ప్రభుత్వం కూడా అడగదు. ఉనుకతోపాటు తౌడు వస్తుంది. మార్కెట్‌లో తవుడుకు బియ్యంతో సమానమైన డిమాండ్ వుంటుంది. తౌవు నుంచి పెద్దఎత్తున మంచినూనె తయారౌతుంది. బహిరంగ మార్కెట్‌లో కిలో తవుడు ఎంత లేదన్నా రూ.60 వరకు పలుకుతుంది. అలా తవుడును వంటల్లో వాడుకునే మంచినూనె పరిశ్రమలు పెద్దఎత్తున కొనుగోలు చేస్తాయి. దాంతో రైస్ బ్రాండ్ ఆయిల్ తయారు చేస్తారు. మిల్లర్ల నుంచి తవుడును డైరీ ఫామ్ నిర్వాహకులు పెద్దఎత్తున కొనుగోలు చేస్తారు. గేదెలు ఎక్కువగా పాలు ఇవ్వడానికి, గేదెల ఆరోగ్యం కోసం తవును గేదెలకు తినిపిస్తారు. అంతే కాకుండా పెద్దఎత్తున రైతులు కూడా తవుడును కొనుగోలు చేస్తారు. ఇలా తవుడు అమ్ముకోవడం వల్లమిల్లర్లకు ఎంతో ఆదాయం వస్తుంది. ఒక రకంగాచెప్పాలంటే మిల్లర్లకు ఇదే ప్రధాన ఆదాయం అని చెప్పాలి. మిల్లర్లు కేవలం తవుడు అమ్ముకోవడం వల్ల లక్షల్లో లాభాలు చూస్తున్నారు. ఏటా కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. ఇక బియ్యంతో వచ్చే నూకను ప్రభుత్వం తీసుకోదు. ఆ నూకను మిల్లర్లు రకరకాల వ్యక్తుల కోసం అమ్ముకుంటారు. బియ్యం పిండి తయారు చేసే కంపనీలు కొనుగోలు చేస్తాయి. పిండి వంటకాలు తయారు చేసే వాళ్లు పెద్దఎత్తున నూకలు కొనగోలు చేస్తారు. ఈ మధ్య తెలంగాణలో ప్రత్యేకంగా తెలంగాణ రుచుల పేరుతో పెద్దఎత్తున వ్యాపారం జరుగుతోంది. వాళ్లంతా నూకలను కొనుగోలు చేసి తెలంగాణ వంటకాలను అమ్ముకుంటున్నారు. నూకలతో పండి వంటల తయారీ అనేది పెద్ద వ్యాపారమైపోయింది. ఇదిలా వుంటే నూకలను బీర్ల కంపనీలు పెద్దఎత్తున కొనుగోలు చేస్తాయి. ఇటీవల దేశంలో ఇథనాల్ కంపనీలు పెద్దఎత్తున ఏర్పాటయ్యాయి. ఇథనాల్ తయారీ కోసం కూడా మిల్లర్ల నుంచి ఆయా కంపనీలు నూకలు కొనుగోలు చేస్తున్నారు. పైగా ప్రభుత్వం కొనుగోలు చేసే తడిసిన ధాన్యం కూడా మిల్లర్లు పెద్దఎత్తున ఇథనాల్ కంపనీలకు, బీర్ల కంపనీలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.

ఆ ఆదాయం కూడా ఏటా లక్షల్లో వుంటుంది. ఇక ఆఖరుకు మిగిలేది పరం. నూక కన్నా చిన్న ముక్కలుగా విరిగిన బియ్యాన్ని పరం అంటారు. బియ్యం పిండితో తెలంగాణలో ఉప్పిడి పిండి తయారు చేసుకుంటారు. దాన్నే ఉప్మా అని కూడా అంటారు. కొంత మంది ఇప్పటికీ పల్లెల్లో పరంతో ఉప్పిడి పిండి చేసుకుంటారు. అలా మర్కెట్‌లో పరం కొనుగోలు చేస్తారు. అంతే కాకుండా తెలంగాణ ఫౌల్ట్రీ రంగం పెద్ద ఎత్తున వుంది. వేల కోట్ల రూపాయల వ్యాపారం పౌల్ట్రీ రంగంలో సాగుతోంది. ఆ ఫౌల్ట్రీ కోళ్లకు ప్రధాన దానగా పరాన్ని కొనుగోలు చేస్తారు. ఇలా మిల్లులనుంచి తయారయ్యే బియ్యమే కాదు ఉప ఉత్పత్తులతో కూడా పెద్దఎత్తున ఆదాయం సమకూరుతుంది. ప్రభుత్వం ఇచ్చిన వడ్లతో ఇన్ని రకాల ఆదాయాలు పొందుతూనే ప్రభుత్వాన్ని మోసం చేస్తూ బియ్యం కూడా అమ్ముకుంటున్నారు. పదేళ్లుగా ఒక్కొ బడా మిల్లర్ ప్రభుత్వానికి వందల కోట్లు బకాయి పడ్డారు. బియ్యం అమ్ముకోవడం వల్లనే వందలకోట్లు వెనకేసుకున్న మిల్లర్లు ఇతర ఉప ఉత్పత్తుల మీద ఎంత సంపాదించుకుంటున్నారో అర్ధం చేసుకోవచ్చు. అయినా మిల్లర్లకు తృప్తి లేదు. న్యాయంగా ప్రభుత్వం ఇచ్చిన వడ్లకు లెక్క ప్రకారం బియ్యం ఇచ్చేందుకు మనసు రావడం లేదు. మిల్లింగ్ చేయడం వల్ల తమకు వచ్చే లాభమేమీ లేదని చెబుతున్నారు. బకాయిలు ఎగ్గొట్టేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. పదేళ్లుగా మిల్లర్ల వద్ద పేరుకుపోయిన బియ్యాన్ని ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని, బకాయిలు వసూలు చేయాలని చూస్తుంటే ఆగమాగమౌతున్నారు. మిల్లుల మీద ఫిజికల్ వెరిఫికేషన్ చేయాలని చూస్తున్న ప్రభుత్వాన్ని అడ్డుకుంటున్నారు. ఏకంగా మిల్లులనే మూసేసుకుంటామని హెచ్చరిస్తున్నారు. నిరసనలు తెలియజేస్తున్నారు. మిల్లులకు తాళాలు వేసుకొని ధర్నాలు చేస్తున్నారు. ఎన్ని రోజులు మిల్లులు బంద్ పెట్టుకున్నా, బకాయిలు చెల్లించాల్సిందే అనే విషయాన్ని మిల్లర్లు మర్చిపోతున్నారు. బకాయిలు ఎగ్గొట్టేందుకు కుట్రలు పన్నుతున్నారు. బకాయిలు అనగానే ప్రభుత్వం మీదనే తిరుగుబాటు చేస్తున్నారు. ఇంకా వచిత్రమేమేటంటే హమాలీలను ముందు పెట్టి సానుభూతి పొందాలని చూస్తున్నారు. ప్రభుత్వానికి పంగనామాలు పెట్టాలని చూస్తున్నారు. బకాయి దారుల మిల్లులన్నీ ప్రభుత్వం సాదీనం చేసుకుంటే గాని మిల్లర్ల అసలు సంగతి తేలదు!! బాకాయిల వసూలు జరగదు!!!





22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

శుక్రవారం 18-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 156 రూ॥ 6.00







# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

శుక్రవారం 18-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 156 రూ॥ 6.00

# 14 రోజుల జైలు...నా మీద కోపంతోనే!



హైదరాబాద్, నేటిధాత్రి:
సీఎం రేవంత్‌రెడ్డి తనపై కోపంతోనే బీఆర్ఎస్ కార్యకర్త అబ్బాడి రాజిరెడ్డిని 14 రోజులు జైలులో పెట్టించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

- సిరిసిల్లలో 8 వేల ఎకరాల కబ్జా అంటున్నారు.. సర్వే నంబర్లు, జాబితా పెట్టండి
- భూములపై ఆరోపణలకు ఆధారాలు చూపాలి: కేటీఆర్

గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
అబ్బాడి అనిల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో పనిచేస్తున్నాడని, సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటాడని, కేటీఆర్‌కు అండగా ఉన్నాడనే కారణంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అతడిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అనిల్‌రెడ్డి దొరక్కపోవడంతో గుండెజబ్బుతో బాధపడుతున్న ఆయన బాబాయి రాజిరెడ్డిని అరెస్టు చేసి 14 రోజులు జైలులో పెట్టారని పేర్కొన్నారు.

### '8 వేల ఎకరాల కబ్జా'పై సవాల్

సిరిసిల్లలో 8 వేల ఎకరాలు కబ్జా చేశారంటూ సీఎం ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. నిజంగా అంత భూమి కబ్జా జరిగితే సర్వే నంబర్లు, కబ్జాదారుల పేర్లతో జాబితా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధిస్తున్నారని ఆరోపించారు.

### పాత భూములనూ కబ్జా అంటున్నారు

1999లో లొంగిపోయిన మాజీ నక్సలైట్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు అప్పటి ప్రభుత్వం పునరావాసంలో భాగంగా ఇచ్చిన మూడున్నర ఎకరాల భూమిని ప్రస్తుత ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. 25 ఏళ్ల క్రితం ఇచ్చిన భూమిని ఇప్పుడు ఎందుకు తీసుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

### 'ఆరోపణలకు ఆధారాలు చూపాలి'

పోడు భూములకు పట్టాలు, జీవో 58, 59 కింద క్రమబద్ధీకరించిన భూములు, సిరిసిల్లలో గతంలో కార్మికులకు ఇచ్చిన స్థలాలనూ కబ్జా భూములుగా చిత్రీకరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. భూముల వ్యవహారంలో ఆరోపణలు కాకుండా ఆధారాలతో వాస్తవాలను వెల్లడించాలని కోరారు.

## గంట హోంమంత్రి పదవి ఇవ్వండి.. అందరినీ లోపలేస్తా!

బీఆర్ఎస్ నేతలపై అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు



- సభకు వస్తే బండారం బయటపడుతుందనే భయంతోనే రావట్లేదు
- భూదాన్, అసైన్డ్, దేవాలయ భూములపై ఆరోపణలు

హైదరాబాద్, నేటిధాత్రి:
బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు అస్త్రాలు లేకే అసెంబ్లీకి రావడం లేదని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి సంయమనం పాటిస్తూ వారిని వదిలేస్తున్నారని, తనకు ఒక్క గంట హోంమంత్రి పదవి ఇస్తే అందరినీ జైలుకు పంపిస్తానని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతల తీరు 'అలీబాబా అరడజను దొంగల్లా' ఉందని దయాకర్ విమర్శించారు. బీఆర్ఎస్ అంటేనే 'బూతుల రాష్ట్ర సమితి' అంటూ ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబం భూస్వామి వర్గానికి చెందినదైతే హైదరాబాద్‌లో సరైన ఇల్లు ఎందుకు నిర్మించుకోలేదని ప్రశ్నించారు. భూదాన్, అసైన్డ్, దేవాలయ భూములను ఆ కుటుంబం దోచుకుందని ఆరోపించారు. కవిత లేవనెత్తుతున్న ప్రశ్నలకు హరీశ్‌రావు, కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ట్రెజరీలో లంచాల బాగోతం!

## ఏసీబీ వలలో 'ట్రెజరీ' అధికారులు



- రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఇద్దరు అధికారులు
- రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి బకాయిల బిల్లుల మంజూరుకు రూ.2.50 లక్షలు డిమాండ్
- మధ్యవర్తిగా వ్యవహరించిన ప్రైవేటు వ్యక్తి కూడా అదుపులో



అసిస్టెంట్ ట్రెజరీ అధికారి అనూరాధను (గ్రీన్ కలర్ చీర ధరించిన వ్యక్తి) అదుపులోకి తీసుకుని వెడుతున్న ఏసీబీ అధికారులు

చేవెళ్ల, నేటిధాత్రి:
లంచం తీసుకుంటూ చేవెళ్ల ట్రెజరీ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు ఏసీబీకి చిక్కారు. రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శికి రావాల్సిన పెండింగ్ వేతనం, పెన్షన్ బిల్లులు మంజూరు చేసేందుకు రూ.2.50 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. చివరకు రూ.లక్ష తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు.

### బకాయిల బిల్లుల కోసం ఆశ్రయించగా..

దాదాపు నాలుగున్నరేళ్లపాటు సస్పెన్షన్‌లో ఉన్న పంచాయతీ కార్యదర్శి తన ఉద్యోగం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో కలెక్టర్ ఉత్తర్వుల మేరకు తిరిగి విధుల్లో చేరారు. సస్పెన్షన్ కాలానికి సంబంధించిన రూ.23 లక్షల వేతనం, పెన్షన్‌కు సంబంధించి రూ.4 లక్షలకు పైగా బకాయిలను పొందేందుకు ట్రెజరీ కార్యాలయాన్ని సంప్రదించారు.


### రూ.2.50 లక్షలు డిమాండ్

చేవెళ్ల ట్రెజరీ కార్యాలయంలో అసిస్టెంట్ ట్రెజరీ అధికారి కె.అనూరాధ, సబ్ ట్రెజరీ అధికారి ఎం.లక్ష్మణ్ బిల్లుల మంజూరుకు రూ.2.50 లక్షలు లంచంగా డిమాండ్ చేసినట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ తెలిపారు. తన వద్ద ప్రస్తుతం డబ్బు లేదని, బిల్లులు మంజూరైన తర్వాత ఇస్తానని బాధితుడు చెప్పాడు. బిల్లులు పాస్ అయినప్పటికీ ఖాతాలో నగదు జమ కాకపోవడంతో అధికారులను సంప్రదించాడు.

### రూ.లక్ష ఇస్తేనే..

పార్ట్ పేమెంట్‌గా కనీసం రూ.లక్ష ఇస్తేనే ప్రయోజనం ఉంటుందని అధికారులు చెప్పడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో అనూరాధ ప్రైవేటుగా నియమించుకున్న చిన్నా అలియాస్ జంగయ్య ద్వారా రూ.50 వేలు, సబ్ ట్రెజరీ అధికారి లక్ష్మణ్ మరో రూ.50 వేలు లంచంగా తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనూరాధ, లక్ష్మణ్‌తో పాటు మధ్యవర్తిగా వ్యవహరించిన జంగయ్యను కూడా అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ తెలిపారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపూ లేదా..?







- అనుమతులు ఉన్నాయా.. లేవా?
- పట్టపగలే యథేచ్ఛగా నిర్మాణాలు.. పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది?
- మాజీ కార్పొరేటర్ అండదండలపై స్థానికుల ఆరోపణలు

- మా భూమిలో అక్రమ నిర్మాణం?
- వారసత్వ భూమిలో యథేచ్ఛగా కట్టడాలు?
- నిర్మాణాలు ఆపి సమగ్ర విచారణ చేయాలి

వరంగల్, నేటిధాత్రి:
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దేశాయిపేట ప్రాంతంలో ఇంటి నిర్మాణ పనులు జరుగుతున్నా.. సంబంధిత మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు నిర్మాణానికి మున్సిపల్ అనుమతులు ఉన్నాయా? లేక ఎలాంటి అనుమతులు లేకుండానే పనులు కొనసాగుతున్నాయా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### చిన్న గోడకే నానా ప్రశ్నలు..

నగరంలో ఎక్కడైనా చిన్న గోడ నిర్మించినా.. కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసినా మున్సిపల్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, పత్రాలపై ప్రశ్నలు వేస్తారని స్థానికులు చెబుతున్నారు. అలాంటిది పట్టపగలే పెద్ద ఎత్తున నిర్మాణ పనులు కొనసాగుతున్నా.. అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఫిర్యాదు చేసినా.. తనిఖీ ఏదీ?

ఈ నిర్మాణాలపై స్థానికులు కొత్త అశోక్ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. అయినప్పటికీ సంబంధిత విభాగం సిబ్బంది క్షేత్రస్థాయిలో తనిఖీ చేయలేదని, నిర్మాణ పనులను నిలిపివేసే ప్రయత్నం కూడా చేయలేదని అశోక్ వాదిస్తున్నారు.
అసలు నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? నిర్మాణ నిబంధనలు పాటిస్తున్నారా? స్థలానికి సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

### మాజీ కార్పొరేటర్ హస్తం ఉందా?

ఈ నిర్మాణాల వెనుక ఓ మాజీ కార్పొరేటర్ హస్తం, అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలు, నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, మాజీ కార్పొరేటర్ పాత్రపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

### అధికారుల మౌనంపై ప్రశ్నలు..

సాధారణ ప్రజలు చిన్న నిర్మాణం చేపట్టినా నిబంధనల పేరుతో ప్రశ్నించే అధికారులు.. ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదన్నదే స్థానికుల ప్రశ్న. ఫిర్యాదు అందిన తర్వాతైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని వారు కోరుతున్నారు.

### "అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపాలి.. మాకు న్యాయం చేయాలి"

తమ స్థలంలో జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి, భూ హక్కులకు సంబంధించిన పత్రాలను పరిశీలించి తమకు న్యాయం చేయాలని బాధితుడు కొత్త అశోక్ కోరారు. తమ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ఆపే చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని కోరారు.

### "మా వారసత్వ భూమి మాదే.. నిర్మాణాలు ఆపి న్యాయం చేయాలి"

దేశాయిపేట కాపువాడలో తమ వారసత్వ భూమికి సంబంధించి కొంతకాలంగా వివాదం కొనసాగుతోందని, తమ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారని బాధితుడు కొత్త అశోక్ మీడియాకు తెలిపారు. నిర్మాణాలను వెంటనే నిలిపివేసి తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

### 1953 నుంచి రికార్డుల్లో తాతల పేర్లు

తమ తాతల ఆస్తిగా ఉన్న భూమికి సంబంధించిన రికార్డుల్లో 1953 నుంచి 2012 వరకు తమ తాతల పేర్లు ఉన్నాయని అశోక్ తెలిపారు. అయితే 2012లో కొందరి పేర్లు రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా నవెూదు చేశారని ఆయన ఆరోపించారు.
2010లో స్థానికంగా ఉండే ఓ వ్యక్తి ఈ భూమి విషయంలో వివాదంలోకి వచ్చారని, తాను కోర్టును ఆశ్రయించి కేసులో విజయం సాధించానని అశోక్ పేర్కొన్నారు.

### రోడ్డు కోసం భూమి పోయిందంటూ..

తమ భూమిలో రోడ్డు ఏర్పాటు చేసినందుకు అప్పటి మున్సిపల్ కమిషనర్‌తో పాటు మరికొందరిపై కోర్టును ఆశ్రయించానని తెలిపారు. హైకోర్టు ద్వారా నష్టపరిహారంగా టీడీఆర్ పొందినట్లు చెప్పారు. అప్పట్లో పహాణిలో ఇతరుల పేర్లు ఉన్నప్పటికీ.. వారసత్వ భూమిగా పరిగణించి తమకే టీడీఆర్ ఇచ్చారని అశోక్ పేర్కొన్నారు.

### ముగ్గురు తహసీల్దార్లు మారినా.. న్యాయం జరగలేదంటూ!!

ఇప్పటివరకు ముగ్గురు ఎమ్మార్వోలు మారినా తమ భూమి వివాదానికి పరిష్కారం లభించలేదని అశోక్ వాపోయారు. రెవెన్యూ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి తమ భూమిపై వాస్తవాలను తేల్చాలని కోరారు.

### "రివర్స్‌గా కేసు పెడతానని ఎస్సై బెదిరిస్తున్నారు"

తమ సమస్యను పరిష్కరించాల్సింది పోయి.. తనపైనే కేసు పెడతానని ఓ ఎస్సై బెదిరిస్తున్నారని అశోక్ ఆరోపించారు. పోలీసు అధికారులు కూడా తమ ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించాలని కోరారు.

### మాజీ కార్పొరేటర్‌పై ఆరోపణలు

తమ జాగాను కూడా ఇతరుల భూమిలో కలిపి విక్రయించినట్లు ఓ మాజీ కార్పొరేటర్‌పై అశోక్ ఆరోపణలు చేశారు. అయితే ఈ ఆరోపణలపై మాజీ కార్పొరేటర్ వివరణ తెలియాల్సి ఉంది. సంబంధిత భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, కోర్టు ఉత్తర్వులు, టీడీఆర్ జారీకి సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలించిన తర్వాతే వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది. "మా తాతల కాలం నుంచి ఉన్న వారసత్వ భూమిపై మాకు హక్కు ఉంది. నిర్మాణాలను వెంటనే నిలిపివేసి.. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమగ్ర విచారణ జరిపి మాకు న్యాయం చేయాలి" అని అశోక్ కోరారు.

- అసలు ఈ నిర్మాణానికి పర్మిషన్ ఉందా?
- అనుమతులు లేకుండానే నిర్మాణాలు సాగుతున్నాయా?
- ఫిర్యాదులు అందినా అధికారులు ఎందుకు తనిఖీ చేయలేదు?
- మాజీ కార్పొరేటర్ పాత్ర ఏమిటి?
- ఎవరా మాజీ కార్పొరేటర్..?
- ఏ డివిజన్‌లో ఈ వ్యవహారం..?
- అసలు తెరవెనుక ఏం జరుగుతోంది..?

**పూర్తి వివరాలు.. త్వరలో.. మీ నేటిధాత్రి లో.**

## మల్లక్కపేటలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



పరకాల, నేటిధాత్రి: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల మండలం మల్లక్కపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ దొమ్మటి కవిత మధు జెండా ఆవిష్కరించి అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకుర్తి నాగశ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి సుమలత,వార్డు సభ్యులు దొమ్మటి సుజాత,దొమ్మటి శిరీష,దొమ్మటి సురేందర్,కోడెపాక కృష్ణవేణి,రాసమల్ల నవీన్,కొమ్ముల చిరంజీవి,కారోబార్ ఆనందరావు,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

▸▸ప్రజా పాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్ పి



మహబూబాబాద్, నేటిధాత్రి: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందని తెలిపారు. కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేశారు.

▸▸ప్రజా సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం.... ప్రజాస్వామ్య పాలనలో ప్రజల సంక్షేమం, పారదర్శకత, జవాబుదారీతనం ఎంతో కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా ప్రజాపాలన వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు.



▸▸ప్రజల భద్రతకు పోలీసుల కృషి...

శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లగొండలో జరిగే అఖిలభారత రైతు మహాసభలను జయప్రదం చేయాలి:

▸▸సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ...



నల్లగొండ, నేటిధాత్రి: నల్లగొండలో సెప్టెంబర్15 నుండి 18 వరకు నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్ ) 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. గురువారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో అఖిల భారత కిసాన్ సభ 36వజాతీయ మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఇంటింటి తిరిగి పంచుతూ, విరాళాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి 80 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా వీర తెలంగాణ పోరాటానికి కేంద్రంగా నిలిచిన నల్లగొండలో జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని ఆయన ఆరోపించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, మహిళా రైతులు, వలస కార్మికులు రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం వలన రైతులు, కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా, యూరోపియన్ యూనియన్, న్యూజిలాండ్, యునైటెడ్ కింగ్ డమ్ తదితర దేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దిగుమతి సుంకాలు లేకుండా పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, ధాన్యాలు, పాల ఉత్పత్తుల దేశంలోకి వస్తే భారత రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ధాన్యం నిల్వ సౌకర్యాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం ద్వారా వ్యవసాయ రంగంలో గుత్తాధిపత్యానికి అవకాశం కల్పిస్తున్నారని ఆయన ఆరోపించారు. పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని, వ్యవసాయానికి సబ్సిడీలు పెంచాలని, రైతులను రుణ విముక్తులు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఆందోళనలు, పోరాటాలు కొనసాగిస్తామని వారు తెలిపారు. నల్లగొండలో జరిగే అఖిల భారత రైతు మహాసభలు విజయవంతం చేసేందుకు శ్రేయోభిలాషులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ఆర్థిక, హార్దిక సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిబల్లెం స్వామి,నారపాక శంకరయ్య, బొమ్మరగోని నరసింహ, బుగ్గమ్మ, సత్తమ్మ, యాదయ్య, బొమ్మరగోని నరసింహ, ప్రజలు శ్రీపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత



▸▸ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి....



పరకాల, నేటిధాత్రి: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు,ఉద్యమంలో ప్రజలు చేసిన త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులైన వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ప్రజలకు సంక్షేమ పథకాలు,అభివృద్ధి ఫలాలు మరింత సమర్థవంతంగా అందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల అవసరాలు,ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ రాష్ట్ర ప్రగతికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.పరకాల అమరధామానికి ప్రత్యేక చారిత్రక ప్రాధాన్యత ఉందని అన్నారు.పరకాల అమరధామం మరో జలియన్‌వాలాబాగ్‌ను తలపించే చారిత్రక స్థలమని పేర్కొంటూ,ఇక్కడ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం గర్వకారణమన్నారు.వారి త్యాగాల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



మంగపేట, నేటిధాత్రి: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను మంగపేట మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. మంగపేట తహసీల్ కార్యాలయం వద్ద తహసీల్దార్ తోట రవీందర్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై టి.వి.ఆర్.సూరి, ఎంపీడీ కార్యాలయం వద్ద ఎంపీడీఓ బి.బద్రు నాయక్, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# ఉద్యమ చరిత్రను భావితరాలకు అందించాలి



▸▸బీఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి...

భూపాలపల్లి, నేటిధాత్రి: తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రాత్మకమైన రోజని అన్నారు.నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి ప్రజలు చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛ, హక్కుల కోసం పోరాడిన అమరవీరులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ జెండాను ఎగురవేసి తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య



భూపాలపల్లి, నేటిధాత్రి: సెప్టెంబర్ 17 చారిత్రాత్మక దినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ పి. లక్ష్మీ రాజయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. తెలంగాణ హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన అమరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ అంజలిరెడ్డి, గిర్ధవార్ రామస్వామి, కార్యాలయ సిబ్బంది, గ్రామ పాలన అధికారులు జీపిఓలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



▸▸బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి...

భూపాలపల్లి, నేటిధాత్రి: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశ సమగ్రత, జాతీయ ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నిషీధర్ రెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం చారిత్రాత్మకమైనదని తెలిపారు. ఎందరో ఉద్యమకారులు, ప్రజలు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని పేర్కొన్నారు.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో పాటు, విమోచన పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లోనూ, ప్రజల్లోనూ విస్తృతంగా తెలియజేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు, నాలుగో వార్డు కౌన్సిలర్ కన్నం యుగంధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాదరావు జన్నె మొగిలి ఎరుకల గణపతి జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్ తాటికొండ రవికిరణ్ ఆరో వార్డు కౌన్సిలర్ ఎరుకల రేణుక అర్బన్ అధ్యక్షులు గీస సంపత్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దేశెట్టి గోపాల్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఉడత నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ




మందమర్రి, నేటిధాత్రి: సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హైస్కూల్, కళ్యాణిఖనిలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఘనంగా ఎగురవేశారు. అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవం ప్రాముఖ్యత, చారిత్రక నేపథ్యం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలంగాణ చరిత్ర, ప్రజల పోరాటం మరియు స్వాతంత్ర్య ప్రాధాన్యతను తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దకోమటిపల్లిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ఇందిరా



మొగుళ్ళపల్లి, నేటిధాత్రి: ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని మొగుళ్ళపల్లి మండలం గ్రామం పెద్దకోమటిపల్లి గ్రామపంచాయతీలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ సప్పిడి ఇందిరా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మెరుగు సురేష్ గౌడ్, వార్డు సభ్యులు మంద దశరథం, నిమ్మతి పద్మ, పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, ఉపాధ్యాయురాలు సుమలత, అంగన్వాడీ టీచర్లు పరమేశ్వరి, పుష్పలత, ఆశా వర్కర్ ఉమాదేవి, కాంగ్రెస్ నాయకులు మారపల్లి దివాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన స్ఫూర్తితో గ్రామ అభివృద్ధి సర్పంచ్ చాట్ల విజయ రవీందర్




మొగుల్లపల్లి, నేటిధాత్రి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుల్లపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన స్ఫూర్తితో మొగుల్లపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. నిజాం పాలన నుండి విముక్తి పొందిన ఈ రోజును ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రమజీవుల అభ్యున్నతికి కృషి చేయాలి ఎమ్మెల్యే జీఎస్సార్





భూపాలపల్లి, నేటిధాత్రి: గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఐడీఓసీలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ చైర్మన్ నిరంజన్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో విశ్వకర్మకు విశిష్ట స్థానం ఉందని, సృష్టి నిర్మాణానికి ప్రతీకగా భావించే విశ్వకర్మ భగవానుడు శిల్పకళ, వృత్తి నైపుణ్యాలకు ఆదర్శమని అన్నారు. సమాజ అభివృద్ధిలో వడ్రంగులు, కమ్మర్లు, కంసాలీలు, శిల్పకారులు మరియు ఇతర సంప్రదాయ వృత్తిదారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో వెనుకబడిన తరగతుల సంక్షేమం, సంప్రదాయ వృత్తుల పరిరక్షణ మరియు ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. వృత్తిదారులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలని సూచించారు. విశ్వకర్మ జయంతి యువతలో సృజనాత్మకత, కృషి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే సందర్భంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ విజయలక్ష్మి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఇందిరా మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, వివిధ వృత్తి సంఘాల ప్రతినిధులు, విశ్వకర్మ సంఘ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ సర్కిల్ హెచ్-82 నూతన కమిటీ ఎన్నిక



రాజేంద్రనగర్, నేటిధాత్రి: తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్-82 ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజేంద్రనగర్, షాద్‌నగర్, కందుకూరు డివిజన్లను కలిపి రాజేంద్రనగర్ సర్కిల్ కమిటీని ఏర్పాటు చేశారు. హెచ్-82 యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సాయిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్కిల్ ప్రెసిడెంట్‌గా కావలి ఆంజనేయులు, సర్కిల్ సెక్రెటరీగా కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమారస్వామితో పాటు పలువురు సభ్యులను సర్కిల్ బాడీగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు హెచ్-82 యూనియన్ కార్మికులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ సెక్రెటరీ కిరణ్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని, కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై స్పందిస్తానని తెలిపారు. యూనియన్ బలోపేతానికి రాష్ట్ర నాయకత్వానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు. జై హెచ్-82 అంటూ కార్యక్రమాన్ని ముగించారు.

## బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జిల్లా కమిటీ నియామకం







యాదాద్రిభువనగిరి, నేటిధాత్రి: బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గాన్ని నియమించారు. జిల్లాలోని బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాలను సమన్వయం చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే ఉద్దేశంతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా నోముల బసవ రెడ్డి, అధ్యక్షులుగా కొండూరి మల్లేష్ గౌడ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా తీగల జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఏ. కీర్తి, కోశాధికారిగా ప్యారి బేగంలను నియమించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు బి స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా. పగిడాల జలంధర్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యవర్గం విద్యారంగ అభివృద్ధితో పాటు పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, దశరథ, బి స్మార్ట్ మండల అధ్యక్షులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నప్రసాద వితరణ



▶▶ సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం...

**పరకాల, నేటిధాత్రి:** మున్సిపాలిటీ 17వ వార్డులోని సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు చందుపట్ల రఘోత్తంరెడ్డి, సాయి గణేష్ యూత్ సభ్యులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి చెత్త బుట్టల పంపిణీ..



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యర్థాల విధానాన్ని 2026. విధానాన్ని అమలులోకి తీసుకువచ్చింది. అందులో ఈరోజు స్వచ్ఛతలో బస్వాపూర్ జిల్లాలోని మొట్టమొదటిసారిగా బస్వాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఘన వ్యర్థాల నిర్వహణ–2026 విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. ఇంటి వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరుచేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని. వేరు చేసిన చెత్తను మాత్రమే సిబ్బంది సేకరిస్తారని నిబంధనలు పాటించకపోతే జరిమానాలు. చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలియజేస్తూ బస్వాపూర్ గ్రామంలో గ్రామస్తులందరికీ ఇంటింటికి నాలుగు చొప్పున చెత్త బుట్టలను పంపిణీ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కలిసి పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. చెత్త వేరే చేయడం ద్వారా పరిసరాలు పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు మేలు జరుగుతుందని ప్రతి గ్రామంలో ప్రజలకు ఇటువంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అధికారులు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్. మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు శేఖర్ రెడ్డి. ఉప సర్పంచ్ అనిల్. డిపిఓ. డిఆర్డీఓ. ఎంపీడీవో. ఎంపీ ఓ. ప్రవీణ్. రాజు. ప్రశాంత్. భవాని. నవీన్. రమ్య రాజు. మహేష్ గ్రామస్తులు ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరులను స్మరించుకోవాలి




▶▶ గుర్రంపేట గ్రామ సర్పంచ్ కోడూరు రమేష్....

**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి రూరల్ మండలం గుర్రంపేట గ్రామ పంచాయతీ ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం గుర్రంపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ కోడూరు రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి గురించి పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతా- హి- సేవ 2026 పక్షోత్సవాలను ప్రారంభించి 15 రోజులపాటు జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో పాలకవర్గ సభ్యులు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ దూడపాక అరవింద్, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు మార్క వనజ పంచాయతీ కార్యదర్శి రాము, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బిర్లా ఫౌండేషన్ అండ



▶▶ చిన్నకందుకూరులో మృతుల కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీ...

**యాదాద్రి, నేటిధాత్రి:** చిన్నకందుకూరు: గ్రామంలో ఇటీవల మృతి చెందిన నమీలే యాదమ్మ, గంధమల్ల రాములమ్మ, లోడే రాజ్యలక్ష్మి కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో భాగస్వాములై, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా బిర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యాన్ని అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట గ్రంథాలయంలో సెప్టెంబర్ 17 వేడుకలు



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ప్రాంగణంలో గ్రంథాలయ అధికారి రుకోద్దీన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి రుకోద్దీన్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17కు తెలంగాణ చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. హైదరాబాద్ సంస్థానంలో జరిగిన చారిత్రక పరిణామాలు, ప్రజల పోరాటాలు, తెలంగాణ సమాజంపై వాటి ప్రభావం తదితర అంశాలను వివరించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సామాజిక ఉద్యమాల గురించి నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు చదివే ప్రదేశాలే కాకుండా చరిత్ర, సంస్కృతి, విజ్ఞానం గురించి ప్రజలకు అవగాహన కల్పించే విజ్ఞాన కేంద్రాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని చరిత్రకు సంబంధించిన పుస్తకాలను చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

▶▶ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి...

▶▶ ప్రజాపాలన దినోత్సవ సంబరాలు...



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితోనే ప్రజాపాలన సాధించుకున్న సందర్భంగా మండల అధ్యక్షుడు దూది పాల బుచ్చిరెడ్డి జెండా ఆవిష్కరించారు. మాట్లాడుతూ ప్రపంచ ఉద్యమాల చరిత్ర లో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి కి త్యాగాలకు ప్రతీకగా సాధించుకున్న విజయం అనుభవిస్తున్న ప్రజాస్వామ్యం కొనియాడారు తెలంగాణలో ప్రజా పాల నను బలోపేతం చేస్తూ అభివృద్ధి సంక్షేమ కోసం ఐక్యంగా ముందుకు సాగు దాకే ఆదేవిధంగా మండల ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిందం రవి, కుసుమ శరత్ బాసని ప్రకాష్ మారేపెల్లి ప్రవీణ్ రెడ్డి, హైదర్ చింతల రవిపాల్, లడే రాజ్ కుమార్ మామిడిపల్లి సాంబయ్య శంకరాచారి బూర రమేష్ రాజేందర్, వరదరాజు, కట్టయ్య, , రఫీ, సుదర్శన్ అనిల్ మార్గం దేవ, పత్రిశీను, దిలీప్ భిక్షపతి పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగరవేసిన మున్సిపల్ చైర్మన్ కొమురయ్య



**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విమోచనం కోసం చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి మహనీయులతో పాటు ఎందరో అమరవీరులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలు తెలంగాణ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి ఆశయాలు, త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, సంక్షేమం అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమం వంటి అన్ని రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే జీఎస్సార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ మున్సిపల్ కౌన్సిలర్స్ అప్పం కిషన్ బౌత్ శోభ దుర్గం రాధ శ్వేతా ప్రభాకర్ సహదేవు రాజు శారద బంధం పద్మ కురిమిళ్ళ శ్రీనివాసు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్, నాయకులు పుల్ల మహేష్ ముంజల రవీందర్ సుభాష్ సాంబమూర్తి పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సింహ గర్జన సభను విజయవంతం చేయాలి.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జరిగిన ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన జరిగే సింహ గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో సమావేశమై తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం జిల్లా సంక్షేమ అధ్యక్షులు చొక్కాల రాము హాజరై మండల అధ్యక్షులు శ్రీశైలం ఆధ్వర్యంలో సమావేశమై ముఖ్య విషయం తెలుపుతూ. ఈనెల 28వ తేదీన సిరిసిల్లలో జరిగే సింహ గర్జన సభకు మండలం నుంచి ముదిరాజులు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై. బిసి–ఏ. వర్గీకరణ వెంటనే అమలు చేయాలని ముదిరాజులతో పాటు బీసీ సమాజాల హక్కుల కోసం ఐక్య కార్యచరణ చేపట్టాలని.. 50 సంవత్సరాల మత్స్యకారులకు పింఛన్ అందించాలని. ముదిరాజుల ఆత్మగౌరవ భవన్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని. బీసీల హక్కుల సాధన కోసం అన్ని బీసీ సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణ కొనసాగించాలని. బీసీ–ఏ. సాధన కోసం పోరాటం ఆగదని బీసీల హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగుదామని. సిరిసిల్లలో 5 ఎకరాల స్థలం కేటాయించి. సత్రం/ఆత్మగౌరవ భవన్ నిర్మించాలని. బిసి–ఏ. అమలు కోసం రౌండు టేబుల్ సమావేశం నిర్వహించుకున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు చొక్కాల రాము. మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య. ముదిరాజ్ సంక్షేమ జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజ్. జిల్లా పీషా రిస్ డైరెక్టర్ పరుశురాములు. తంగళ్ళపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రంగు అంజయ్య. ముదిరాజ్ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# దుగ్గొండి పీఏసీఎస్ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



**దుగ్గొండి, నేటిధాత్రి:** ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని దుగ్గొండి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. సొసైటీ చైర్మన్, రిటైర్డ్ ఏఎస్ఐ ముత్యాల కుమారస్వామి గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా చైర్మన్ కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ, దుగ్గొండి పీఏసీఎస్ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రస్తుతం ఆన్‌లైన్ పంట సర్వే ప్రక్రియ వేగంగా జరుగుతోందని తెలిపారు. రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అనంతరం వారి మొబైల్ ఫోన్లకు సమాచారం వస్తుందని పేర్కొన్నారు. ఆ వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే, రైతులు 72 గంటల లోపు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి సవరించుకోవాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కొలగాని రవి, తోకల మధుకర్ రెడ్డి, భూతం కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గైని భాస్కర్, సొసైటీ సీఈఓ ఆరెల్లి భిక్షపతి, సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్రలో మహోన్నత ఘట్టం.. ప్రజాపాలనకు మార్గదర్శకం.

▶▶ ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం....

▶▶ ములుగులో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు....

▶▶ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క....



**ములుగు, నేటిధాత్రి:** తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 మహోన్నత ఘట్టమని, నాటి పోరాట స్ఫూర్తి ప్రజాపాలనకు మార్గదర్శకమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జిల్లా ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, సెప్టెంబర్ 17వ తేదీకి భారతదేశ, తెలంగాణ చరిత్రలో విశిష్టమైన స్థానం ఉందన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నాటి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కాలేదని తెలిపారు. నిరంకుశ పాలనతోపాటు రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు వీరోచితంగా పోరాడారని గుర్తుచేశారు. రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువత ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని చాటిన ఈ చారిత్రక సందర్భాన్ని ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. నాటి పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే వారికి అందించే నిజమైన నివాళి అని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటికి తక్షణ పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు, రూ. 500కే వంటగ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రైతుల సంక్షేమం, మహిళల ఆర్థికాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, సాగునీటి సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ములుగు జిల్లాలో మొదటి విడతలో 5,201 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 4,979 ఇండ్లకు మార్కింగ్ పూర్తి చేసి, 1,850 ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. రెండో విడతలో మరో 2 వేల ఇండ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గుడిసెలు లేని ములుగు జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిజమైన అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన నాటి నుంచి జిల్లాలో 2 కోట్ల 33 లక్షల 89 వేల 601 మంది మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించారని, తద్వారా రూ. 172 కోట్ల 6 లక్షలు ఆదా చేసుకున్నారని వివరించారు. మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, గ్రామీణ రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు. ములుగు జిల్లా అభివృద్ధి ప్రస్థానంలో ఘట్టమ్మ వద్ద నిర్మించిన పైలాన్ ప్రాజెక్ట్ కలికితురాయిగా నిలిచిందన్నారు. నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం అందుబాటులోకి రావడంతో ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు ఒకేచోట సులభంగా లభిస్తున్నాయని తెలిపారు. ఏజెన్సీ, మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి వెల్లడించారు. విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరచడంతోపాటు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ స్ఫూర్తితో అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములై జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీ, రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రవిచందర్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, వయోవృద్ధులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంలో విప్ బీర్ల అయిలయ్య



**జనగామ, నేటిధాత్రి:** జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన వీక్షించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దైవిక వాస్తు శిల్పి భగవాన్ విశ్వకర్మ జయంతి



**ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి:** మండల కేంద్రంలోని, ఎద్దండి, అమ్మక పేట, గోధూర్, తిమ్మాపూర్, వర్షకొండ, కోమటి కొండాపూర్ గ్రామాల్లో ఘనంగా విశ్వకర్మ జయంతిని విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు జరుపుకున్నారు అనంతరం ఇబ్రహీంపట్నం విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడు మద్దెనాపెల్లి జలంధర్ మాట్లాడుతూ దైవిక శిల్పీ విశ్వకర్మను బ్రహ్మాండానికి మొట్టమొదటి ఇంజనీర్ మరియు ఆర్కిటెక్చర్ గా భావిస్తారు ఆయన దేవతలకు శ్రీకృష్ణునికి ద్వారక నిర్మించారు మరియు ఆయుధాలు మరియు భవనాలు నిర్మించాలని పురాణాల్లో చెబుతున్నాయి, ఇంజనీర్లు, మెకానికులు, ఫ్యాక్టరీ, కార్మికులు ,కళాకారులు, తమ పనిలో ఉపయోగించే పనిముట్లు యంత్రాలను విశ్వకర్మ జయంతి రోజున ప్రత్యేకంగా పూజ చేస్తారు ఈ కార్యక్రమంలో రామస్వామి, రాజు, సాయిరాం, వెంకటేష్, గంగాధర్, నారాయణ, సాగర్, గంగాధర్, కిష్టయ్య, రాజేశ్వర్, శ్రీధర్, సతీష్, సంతోష్, శ్రీనివాస్, తేజ, మురళి, గంగ మోహన్, సాయి హర్ష,, మరియు విశ్వబ్రహ్మ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వాసవి మాత నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం, కల్వకుర్తిలో దసరా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు 17వ తేదీ గురువారం నూతన ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. దేవాలయ చైర్మన్ శ్రీ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో దసరా నవరాత్రి ఉత్సవ కమిటీకి వివిధ పదవులకు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా కలిమిచర్ల గోపాల్ , ప్రధాన కార్యదర్శులుగా నారాయణ రాజు,పానుగంటి నవీన్, బాదం రాఘవేందర్ కోశాధికారులు గా గుబ్బ కిషన్ కుమార్,వాస మనీష్,లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కలిమిచర్ల గోపాల్ మాట్లాడుతూ... దసరా నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వాస శేఖర్, గందె రవి,కలిమిచర్ల రాఘవేందర్, గుబ్బ ప్రభాకర్, ఇరివెంటి రమేష్, జూలూరి ప్రకాష్, జూలూరి సత్యనారాయణ,దాచేపల్లి మనోహర్, సంబు తరుణ్,దాచేపల్లి తిరుపతయ్య, నరసింహులు గుప్తా, మాచిపెద్ది అశోక్, శివ్వ రాఘవేందర్,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పి ఎస్ హెచ్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం.



ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి: మండలంలోని, వర్షకొండ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు మొదట ప్రధానోపాధ్యాయులు బి రాజేందర్, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పొన్నకంటి వెంకట్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం విద్య కోసం అధిక నిధులు ఖర్చు చేస్తూ ప్రధానాన్ని ఇస్తున్నట్లుగా తెలిపారు విద్యార్థులంతా ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాలను సద్వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. ఉప సర్పంచ్ తుమ్మల జయ సామెల్ మాట్లాడుతూ ఈ గ్రామంలో కూడా తెలంగాణ కోసం జరిగిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం అతిథులందరి చేత పాఠశాల విద్యార్థులకు యూనిఫాం లు పంపిణీ చేశారు. అలాగే సెప్టెంబర్ పదిహేను నుండి అక్టోబర్ రెండు వరకు జరిగే స్వచ్ఛతహి సేవ ప్రతిజ్ఞను విద్యార్థుల చేత చేయించారు .అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు . ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆవుల శ్రీనివాస్, జలంధర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇమ్మానుయేల్, మాధురి, స్వామి, సుజాత, మల్లికార్జున్, నరేందర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



మల్లంపల్లి, నేటిధాత్రి: మల్లంపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. బీజేపీ మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17, 1948న ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' ద్వారా నిజాం రజాకార్ల నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రాంతానికి విముక్తి లభించిందని గుర్తుచేశారు. అమరవీరుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారి త్యాగాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దండెగ వెంకన్న, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కత్తి హరీష్, మండల ఉపాధ్యక్షులు బండి బాబు, గుడెల్లి కొమురెల్లి, కొండ యుగంధర్, జనరల్ సెక్రటరీ ఎండీ రాజు, కార్యదర్శి పోతరాజు సంపత్, సీనియర్ నాయకులు బొమ్మరాతి సారయ్య, పోతరాజు రమేష్, గొట్టిముక్కుల నరేష్ శర్మ, రాగుల శ్రీకాంత్, గుంటుక సురేష్, బొమ్మరవేని అజయ్, రాచర్ల వరుణ్, గొట్టిముక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం.

▸▸కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్...



చిట్యాల, నేటిధాత్రి: చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన ప్రజాపాలన దినోత్సవంలో సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బేట అనిల్‌ జాతీయ జెండా ఎగురవేశారు....అనంతరం ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, మన తెలంగాణకు రాలేదు.ఎందుకంటే అప్పుడు నిజాం పాలనలో ఉన్నాం. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో కలపడానికి నిజాం ఒప్పుకోలేదు. రజాకార్లు గ్రామాల్లో ప్రజలను చాలా ఇబ్బంది పెట్టేవారు.అప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో"తో పేరుతో 1948 సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు సైన్యాన్ని పంపారు. కేవలం 5 రోజుల్లో నిజాం లొంగిపోయాడు.1948 సెప్టెంబర్ 17 న హైదరాబాద్ సంస్థానం భారత్ లో కలిసింది. అదే రోజున మనకు నిజమైన విమోచనం / స్వాతంత్ర్యం వచ్చిందని అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం"గా జరుపుకుంటున్నది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి జిల్లా స్పోక్స్ పర్సన్ దొడ్డి కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ మాజీ సర్పంచ్ లు చిలుకల రాయకొమురు కొక్కుల సదానందం మాజీ ఎంపీటీసీలు గుర్రపు సునీత తిరుపతి కట్కూరి పద్మ నరేందర్ జూకల్ గ్రామ శాఖ అధ్యక్షులు రేగూరి సమ్మిరెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు.



చిట్యాల, నేటిధాత్రి: భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిట్యాల చౌరస్తాలో కేక్ కట్ చేసి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న సేవలను కొనియాడారు నరేంద్ర మోదీ లక్ష్యం భారతదేశాన్ని ప్రపంచ దేశంలో 2047 కల్లా నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని ఆయన ఆకాంక్షతో ఆయనకు ఆ భగవంతుడి దీవెనలు ఎల్లవేళలా అందించాలని ఆయన ఆయురారోగ్యాలు, సుదీర్ఘమైన ప్రజాసేవా జీవితం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సుధగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు జిల్లా నాయకులు తీగల జగ్గయ్య గుండా సురేష్, మండల ఉపాధ్యక్షులు నల్ల శ్రీనివాస్ రెడ్డి, చిన్నమనేని సంపత్,మండల సీనియర్ నాయకులు గజనాల రవీందర్, అశోక్ చారి, రాయిని శ్రీనివాస్ ,కదం రాజు, ఉమ్మనేని రాజేష్ ,సీనియర్ నాయకులు రాంరెడ్డి, వల్లాల ప్రవీణ్ , కల్వచర్ల కిషోర్ , చింతల నరేందర్, కిందారు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడ హక్కుల సాధనకు కృషి



▸▸మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్...

హన్మకొండ, నేటిధాత్రి: బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడ హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు.హన్మకొండ జిల్లా కేంద్రంలోని గౌడ ఫంక్షన్ హల్ లో మోకుదెబ్బ హన్మకొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ కుమారుడు సిద్దార్థ గౌడ్ మృతి సంతాపం వ్యక్తం చేశారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాజకీయంగసామాజికంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు.ఏజెన్సీప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న టిసిఎస్,టిఎఫ్టి లైసెన్సులను తక్షణమేమంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు.50 సంవత్సరాలు నిండిన అర్హులైన గీత కార్మికులకు పెన్షన్, ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా, బీమా, కుటుంబ పెన్షన్, గాయపడిన వారికి ఉచిత వైద్యం, వికలాంగ పెన్షన్ అందించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.అనంతరం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా ఎన్నికైన వల్లాల సదానందం గౌడ్ ను శాలువా తో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వల్లాల సదా నందం గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గొపగాని వెంకట్ గౌడ్,జిల్లా కార్యదర్శి మదూరి సోమన్న గౌడ్,హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శ్రీ రాం గౌడ్, అధికార ప్రతినిధి బత్తిని వెంకట్ గౌడ్,హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మగాని శ్యామ్ గౌడ్, హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు టి వి రాజు గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి గడ్డమీది అశ్విన్ గౌడ్,పట్టణ అధ్యక్షులు తండ విజయ్ కుమార్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



భూపాలపల్లి, నేటిధాత్రి: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఐడీఓసీ ఆవరణలో గురువారం నిర్వహించిన వేడుకల్లో బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, ఎమ్మెల్యే సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ పాల్గొన్నారు. ఐడిఓసి కార్యాలయానికి చేరుకున్న ఛైర్మన్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ ఛైర్మన్ మాట్లాడుతూ నిరంజన్ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రత్యేకమైన, చారిత్రాత్మకమైన రోజన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడంతో ప్రజా పాలనకు మార్గం సుగమమైందన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తుర్రేబాజ్ ఖాన్, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, కాళోజీ నారాయణరావు తదితరుల పోరాటాలు, త్యాగాలు తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు.హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, ఆంధ్ర మహాసభ, గ్రంథాలయ ఉద్యమం, స్వామి రామానంద తీర్థ తదితరుల కృషి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వాలకు ప్రజల సంక్షేమమే లక్ష్యమని, ప్రతి పేద కుటుంబానికి కడుపునిండా తిండి, నాణ్యమైన విద్య, సొంత ఇల్లు అందించాల్సిన భాద్యత ఉ ఒదని అన్నారు. నాటి పోరాట స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు.జిల్లాలో 29,683 మంది రైతులకు రూ.299.35 కోట్ల రుణమాఫీ, రైతుభరోసా కింద 1,27,151 మంది రైతులకు రూ.145 కోట్ల పెట్టుబడి సాయం అందించినట్లు తెలిపారు. 21,806 మంది రైతుల నుంచి 12.58 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.298.21 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. 1,123 వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా సాధికారతకు ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ద్వారా ప్రాధాన్యం ఇస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో జిల్లాలో మహిళలకు రూ.120.03 కోట్ల మేర ఆదా జరిగిందన్నారు. 68,373 మంది లబ్ధిదారులకు రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం వర్తింపజేసి రూ.6.55 కోట్ల సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు.ధరణి లోపాలను సరిదిద్దేందుకు భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేశామని, రీ-సర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, 22-ఏ నిషేధిత జాబితాలోని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు భూధార్ కార్డుల జారీకి చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. జిల్లాలో 1,39,682 స్మార్ట్ రేషన్ కార్డులు, 17,301 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి నెలా 3.96 లక్షల మందికి 2,564 మెట్రిక్ టన్నుల ఉచిత సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 28,298 కుటుంబాలకు జీరో బిల్లులు జారీ చేస్తున్నామని ఇందుకోసం రూ.50.86 కోట్ల సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు.మొదటి విడతలో మంజూరైన 4,586 ఇందిరమ్మ ఇళ్లలో 1,098 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు.తెలంగాణ రైజింగ్--2047 విజన్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం స్వచ్ఛ తా హీ సేవా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ ఛైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ ఛైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవం



నర్సంపేట, నేటిధాత్రి: సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజు అని హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం జరిగిన సందర్భాన్ని చారిత్రక వాస్తవాల నేపథ్యంలో అర్థం చేసుకోవాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు.విలీన దినోత్సవం పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలో తెలంగాణ జన సమితి పార్టీ డివిజన్ కార్యాలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో అంబటి శ్రీనివాస్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమమే సెప్టెంబర్ 17న కేవలం సైనిక చర్యల ఫలితంగా చూడడం సరికాదు ప్రజా పోరాటాల పాత్రను విస్మరించలేమన్నారు మతపరమైన కోణంలో ప్రచారం చేస్తూ తెలంగాణలో గంగా జమున తహజీబ్ను భంగం కలిగించే ప్రయత్నం చేయడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుంటి రామచందర్, బోనగాని రవీందర్, మహమ్మద్ మహబూబ్ అలీ, సాంబరాతి మల్లేశం, మహమ్మద్ యాహూబ్ ఖాన్, రాజు, రోజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



జైపూర్, నేటిధాత్రి: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీపతి బాపురావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వనజారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం అధికారులు,ప్రజాప్రతినిధులు, సిబ్బందితో 'స్వచ్ఛతే సేవ' ప్రతిజ్ఞ చేయించారు.పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిశుభ్రమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీపతి బాపురావు, తహసీల్దార్ వనజారెడ్డి,ఉప తహసీల్దార్ సంతోష్ కుమార్, జైపూర్ సర్పంచ్ కూన భాస్కర్, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు చందుపట్ల పాపిరెడ్డి, ప్రజాప్రతినిధులు చల్ల విశ్వంరెడ్డి,ఉపసర్పంచ్ శ్రవణ్, సంపత్‌రెడ్డి,మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెరియార్ రామస్వామి నాయకర్ జయంతి వేడుకలు.



చిట్యాల, నేటిదాత్రి: చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు అధ్యక్షతన పేరియర్ రామస్వామి నాయకర్ జయంతి వేడుకలు ఘనంగా చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధబ్బేట ఆనిల్ లు విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్యలి లుమాట్లాడుతూ ఆనాటి కాలంలో అంటరానితనం, అస్పృశ్యతా మూఢనమ్మకాలు కులాలు మతాలు అవమానాలు ఎక్కువగా ఉండేదని, తక్కువ కులాల మీద బ్రహ్మనులు పెత్తనం చెలాయిస్తూ అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేసేవారన్నారు. మనువాద భావజాలంతో బ్రాహ్మణులు అగ్రకులస్తులు పెత్తనంతో అనేక అవమానాలకు గురి చేశారని తెలిపారు. నిజాయితీగా ఉంటూ కుల నిర్మూలన కొరకు ఎంత కృషి చేశాడన్నారు ఆయన పేరే ఒక అగ్ని కణం చాందసవాదులు గుండెల్లో చిచ్చరపిడుగు 1902లో కుల నిర్మూలన సామాజిక సమానత్వం కోసం పెరియర్ రామస్వామి నాయకర్ సమాజం కోసం అనగారిన వర్గాల కోసం చేసిన సేవలు మరువలేనివని నేటి తరం వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ గడ్డం సదానందం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య నాయకులు కోర్రి సాంబశివుడు మట్టికే శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా



మెట్‌పల్లి, నేటిధాత్రి: కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన ఇన్-ఛార్జీ డాక్టర్ రఘు మాతృమూర్తి పుష్పలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా మెట్ పల్లిలోని వారి నివాసానికి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా వెళ్ళి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం దివంగత పుష్పలత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తల్లి కోల్పోయిన ఆవేదనలో ఉన్న డాక్టర్ రఘును మరియు కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ అలీమ్ షేక్ సాజిద్ షేక్ హాజీ షేక్ వాజిద్ మహమ్మద్ యూనిస్ మహమ్మద్ ముక్తియార్ మొహమ్మద్ షబాజ్ పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.



రామకృష్ణాపూర్, నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని గురువారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గొడిశెల సంధ్యారాణి బి రాజా రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజాపాలన దినోత్సవం ప్రాధాన్యతను అధికారులు, ప్రజాప్రతినిధులు వివరించారు. ప్రజలకు మెరుగైన పాలన, పారదర్శకమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పురపాలక సేవలను అందిస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మురళీకృష్ణ, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం




నర్సంపేట, నేటిధాత్రి: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.?ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 అత్యంత కీలకమైన రోజని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన వీరోచిత పోరాటాలను, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థవంతమైన నాయకత్వంలో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ, విముక్తి లభించాయని తెలిపారు. ఈ పోరాట చరిత్రను, మహనీయుల త్యాగాలను భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. దేశ సమైక్యత, అఖండత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 28వ వార్డు కౌన్సిలర్ జూలూరి రోజా రాణి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకుడు గడ్డం ఆంజనేయులు, నియోజకవర్గ నాయకుడు జూలూరి మనీష్ గౌడ్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, దుగ్యాల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షుడు అంబేత్కర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, ఎర్ర రాజు, పట్టణ నాయకులు సూత్రపు సరిత, కాసుల నాగేంద్ర బాబు, అల్లం నిఖిల్, ముత్యాల శ్రీనివాస్, సామల ప్రవీణ్ కుమార్, నూనె రంజిత్, అజీమ్, అనిల్, తప్పెట్ల సతీష్, ఘౌటం నిశాంత్, బ్రహ్మచారి, కాశీనాథం తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# చెల్పూర్ కేటీపీపీ-లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



గణపురం, నేటిధాత్రి: గణపురం మండలం చెల్పూర్ కేటీపీపీ విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సర్వీస్ బిల్డింగ్ ప్రక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద విశ్వకర్మ భగవానునికి వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్లాంట్‌లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ చిట్ట ప్రగధ ప్రకాష్ దంపతులతో కలిసి హాజరయ్యారు. అతిథులుగా వివిధ విభాగాలకు చెందిన సూపరింటెండింగ్ ఇంజనీర్లు దంపతులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. విశ్వకర్మ వంశీయులు ప్రాచీన కాలం నుంచి సమాజానికి విశేషమైన సేవలు అందించారని పేర్కొన్నారు. వారు రాజ్యాలను పరిపాలించడంతో పాటు రాజగురువులుగా, గురుకులాల ఆచార్యులుగా, ఖగోళ విజ్ఞానులుగా, అంతరిక్ష పరిశోధకులుగా, మంత్రులుగా, శిల్పాచార్యులుగా, స్థపతులుగా తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు.అస్త్ర, శస్త్ర నిర్మాణం, పుష్పక విమాన నిర్మాణం, వివిధ యంత్రాల రూపకల్పన, ప్రయోగ సామర్థ్యం, యుద్ధరంగంలో వినియోగించిన అగ్ని, వాయు తదితర యంత్రాల రూపకల్పన వంటి అనేక రంగాల్లో విశ్వకర్మ వంశీయుల విజ్ఞానం విశిష్టమైనదని పేర్కొన్నారు. నాగరిక సమాజ నిర్మాణంలోనూ వారి పాత్ర ఎంతో కీలకమైందని తెలిపారు.విశ్వకర్మ వంశీయులు ప్రపంచ విజ్ఞాన సంప్రదాయానికి ప్రతినిధులని, వారి విద్యా విజ్ఞానాన్ని ప్రోత్సహించడంతో పాటు పరిపాలనా రంగాల్లోనూ తగిన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం, రాష్ట్రం, దేశం సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. విశ్వకర్మ వంశానికి చెందిన విశ్వబ్రాహ్మణుల విద్యా, విజ్ఞాన, నైపుణ్యాలను పరిరక్షించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేటీపీపీ మహిళా ఉద్యోగులు, ఇంజనీర్లు, ఓ ఢ ఎం విభాగం కార్మికులు, ఆర్టిజన్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 18వ వార్డులో రోడ్డు, హైమాస్ట్ లైట్ సమస్యలకు పరిష్కారం.



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు అశోక్‌నగర్‌లో నెలకొన్న రోడ్డు, హైమాస్ట్ లైట్ సమస్యలకు కౌన్సిలర్ పల్లె శ్రీదేవి రాజు చొరవతో పరిష్కారం లభించింది. చాలాకాలంగా మరమ్మతులకు నోచుకోని కాలనీ రోడ్డును సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతు పనులు చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. కాలనీలో పనిచేయని హైమాస్ట్ లైట్‌ను మున్సిపల్ సిబ్బందితో మరమ్మతు చేయించామన్నారు. వార్డులో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బోనగిరి రవీందర్, ఇబ్రహీం,సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి జాతీయ పతాకావిష్కరణ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు మెట్పల్లి పట్టణ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్స్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సెప్టెంబరు,17 1948 రోజునే అసలైన ప్రజాపాలన దినోత్సవం

**మెట్‌పల్లి, నేటిధాత్రి:** 1947, ఆగస్టు 15 తేదీన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, కానీ అసలైన స్వాతంత్ర్యం తెలంగాణలో సెప్టెంబరు 17 వ తేదీనే అసలైన ప్రజా పాలన ఏర్పడిందని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గురు వారం రోజున ప్రజా పాలన దినోత్సవ వేడుకల సందర్భంగా జెండావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ నేతృత్వంలో పోలీస్ చర్య తీసుకోవడం వల్ల నిజాం ప్రభువు లొంగిపోయారని, దాంతో తెలంగాణలో అసలైన ప్రజాపాలన ఏర్పడిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో - ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డీ మనోజ్ కుమార్ లతో పాటు లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరువలేని రోజు

▶▶ **బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ....**



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలకేంద్ర తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ కు బిజెపి పార్టీ మండల నాయకులు వినతిపత్రం అందజేశారు.అనంతరం నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరువలేని రోజు నిజాం నిరంకుశ పాలన,రజాకార్ల దురాగతాల నుండి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొంది భారత దేశంలో విలీనమైన చారిత్రక ఘట్టం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సెప్టెంబర్ 17ను అధికారికంగా విమో చన దినోత్సవంగా జరిపిం చి, సప్త సంకల్పాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి 7 డిమాండ్లు సెప్టెంబర్ 17ను అధికారిక విమోచన దినోత్సవంగా జరిపించాలి,అమరవీరుల కుటుంబాలను గుర్తించి గౌరవించాలి,హైదరాబాద్ లో విమోచన మ్యూజియం ఏర్పాటు చేయాలి, విమో చన దినోత్సవాన్ని ప్రజా ఉత్సవంగా జరిపించాలి.పాఠ్యపుస్తకాల్లో విమోచన చరిత్రను చేర్చాలి,రజాకార్ల దురాగతాలకు గురైన గ్రామాల్లో స్మారక స్తూపాలు నిర్మించాలి,,విమోచన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి చేయాలి

▶▶ **సర్దార్ వల్లభాయ్ పటే ల్ కృషిని మరువలేనిది...** శాయంపేట మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం నరహరిశెట్టి రామ కృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాయరాకుల మొగిలి హాజ రయ్యారు. మాట్లాడు తూ1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజు అని అభివర్ణించారు నిజాం నిరంకుశపాలన నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన ఈ చారిత్రక ఘట్టం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమ రయోధులు, ప్రజలు చేసిన పోరాటం, త్యాగాలు అని పేర్కొన్నారు. సర్దార్ వల్ల భభాయ్ పటేల్ నాయ కత్వంలో జరిగిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూని యన్‌లో విలీనమైందని తెలిపారు. వారి యొక్క కృషి మరువలేనిదని తెలంగాణ విమోచన ఉద్యమంలో చాకలి ఐలమ్మ, కొమురంభీమ్‌తో పాటు ఎందరో ఉద్యమ కారులు, అమరవీరులు ప్రజల హక్కుల కోసం పోరాడారని రాయరాకుల గుర్తు చేశారు. వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందితెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భారతీయ జనతా పార్టీ నిరంతరం ముందుండి పోరాడు తోందని తెలిపారు. దేశ చరిత్రను, విమోచన ఉద్య మంలో పాల్గొన్న వీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడం, యువ తలో దేశభక్తి భావాన్ని పెంపొందించడం బీజేపీ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. 2022లో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. చరిత్రను మరచిపోకుండా అమరవీ రుల త్యాగాలను స్మరించు కుంటూ.. దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలి



▶▶ **మొక్కలు నాటిన బీజేపీ నాయకులు...** భారతమాత ముద్దుబిడ్డ భారత ప్రధానమంత్రి నరేం ద్రమోదీ జన్మదినోత్సవ సందర్భంగా మండల బీజేపీ పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలనునాటారు. మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని తెలిపారు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతని స్తూ మొక్కలు నాటే కార్య క్రమం చేపట్టామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక విభాగం కన్వీ నర్ ఉప్పు రాజు, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, సీనియర్ నాయ కులు బాసని విద్యా సాగర్, వనం దేవ రాజ్, మండల ఉపాధ్య క్షులు కోమటి రాజ శేఖర్, భూత అధ్యక్షులు కన్న బోయిన రమేష్, ముల్కనూరి వెంకటేష్, పాల్గొన్నారు.



# నర్సంపేట మున్సిపాలిటీలో గాడితప్పిన పరిపాలన

▶▶ అధికారుల మధ్య సమన్వయం కరువు...ప్రజా సేవలకు తీవ్ర ఇబ్బందులు..

▶▶ 370కి పైగా జనన--మరణ ధ్రువపత్రాలు పెండింగ్...

▶▶ ప్రభుత్వ ఆదేశాలున్నా రిలీవ్ కానీ కమిషనర్...

▶▶ 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్...

▶▶ నెల రోజులుగా పనిచేయని డిజిటల్ కీ....

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీలో పరిపాలన గడితప్పింది. సంబంధించిన అధికారుల బాధ్యతల్లో స్పష్టత లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపద్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ కమిషనర్ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో హనుమకొండ శ్రీధర్ మాట్లాడుతూ నెల రోజులుగా డిజిటల్ కీ పనిచేయకపోవడంతో జనన--మరణ ధ్రువపత్రాలు, నూతన ఇంటి నంబర్ నమోదు, ఇంటి యాజమాన్యం పేరు మార్పిడి, వాణిజ్య అనుమతులు వంటి ప్రజలకు అవసరమైన సేవల్లో జాప్యం జరుగుతోందని, సుమారుగా 370కి పైగా జనన--మరణ ధ్రువపత్రాలు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి మున్సిపాలిటీకి వస్తున్నా, అధికారులను అడుగుతున్న పరిష్కారం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. "ప్రజలకు సేవ చేయాల్సిన మున్సిపాలిటీనే ప్రజలకు ఇబ్బందులు కలిగించే పరిస్థితి రావడం ఏమిటి అని ప్రశ్నించారు. కమీషనర్ వ్యవహారంలోనూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల అమలుపై ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని శ్రీధర్ అన్నారు. ప్రస్తుతం కమీషనర్ ఇతర శాఖ నుంచి డిప్యూటేషన్‌పై వచ్చి విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఆయనను రిలీవ్ చేసి మున్సిపల్ పరిపాలనపై అనుభవం ఉన్న సమర్థుడైన అధికారిని కమీషనర్‌గా నియమించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం కొత్త కమీషనర్‌ను నియమించాలని నిర్ణయించిన తర్వాత కూడా ప్రస్తుత కమీషనర్ ఎందుకు రిలీవ్ కావడం లేదో జిల్లా కలెక్టర్, మున్సిపల్ పరిపాలన ఉన్నతాధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదేశాల అమలులోనే స్పష్టత లేకపోతే ప్రజల సమస్యలకు ఎవరు జవాబుదారీ? పదవులు ప్రజలకు సేవ చేయడానికి తప్ప, పరిపాలనను గందరగోళంలోకి నెట్టడానికి కాదని శ్రీధర్ విమర్శించారు. ఇది తమ వ్యక్తిగత సమస్య కాదని, ప్రభుత్వ ఆదేశాల అమలు, ప్రజలకు అందాల్సిన సేవలు, అధికారుల జవాబుదారీతనానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. నర్సంపేట మున్సిపాలిటీలో నెలకొన్న పరిపాలనా గందరగోళానికి వెంటనే తెరదించి, ప్రస్తుత కమీషనర్‌ను రిలీవ్ చేసి మున్సిపల్ పరిపాలనపై అనుభవం ఉన్న సమర్థుడైన అధికారిని నియమించి, ప్రజా సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్ పరిపాలన ఉన్నతాధికారులను హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమిది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోట అనిల్, నాయకులు లక్క రాజు, జగన్నాథం కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బీజేపీ

**పరకాల, నేటిధాత్రి:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని దామెర మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామెర మాజీ సర్పంచ్,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి హాజరై తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురిజాల శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ విమోచన కోసం ఎందరో మహనీయులు సాగించిన పోరాటం,చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సూర చందర్,సర్పంచ్ చుక్క వనిత మహేందర్,మండల ఉపాధ్యక్షులు దామసాని మనోజ్ రెడ్డి,శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు ఎక్కలదేవి రమేష్,గోగుల సమ్మిరెడ్డి,మండల నాయకులు పెంట రమేష్,సండేసారి సంతోష్,పెరుగు రాజు,నాగరాజు,మాదారపు సాంబయ్య,బూత్ అధ్యక్షులు వేల్పుల ప్రశాంత్,గూడూరు శ్రీను,నీరేటి రాజేందర్,అన్నబోయిన రోహిత్,జక్కుల శ్రీకాంత్,నాయకులు కాసేట్టి ప్రశాంత్,ఒల్లెల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# నర్సంపేట డిగ్రీ కళాశాలలో ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ బద్రు భూక్య సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. భూమిపై జీవరాశి మనుగడకు ఓజోన్ పొర రక్షణ కవచం లాంటిదని, హానికర అతినీలలోహిత కిరణాల నుండి మనల్ని కాపాడుతోందని తెలిపారు. ప్రతి పౌరుడు పర్యావరణహిత అలవాట్లను పాటిస్తూ ఓజోన్ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం 2026 ఇతివృత్తం "చల్లని, సుస్థిర భూగోళం కోసం ప్రపంచవ్యాప్త చర్య" ప్రాధాన్యతను, ఓజోన్ క్షీణత వల్ల కలిగే నష్టాలను మరియు శీతలీకరణ వాయువుల వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని సమన్వయకర్తలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త కందాల సత్యనారాయణ,సహ సమన్వయకర్త డాక్టర్ భూక్యా భద్రు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# హమారా ప్రసాద్‌ను అరెస్టు చేయాలని ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో రిలే నిరాహార దీక్ష



**ములుగుటౌన్, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై హమారా ప్రసాద్ చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష చేపట్టినట్లు దీక్ష నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఈ అంశంపై నిరసనలు, పోలీసులకు ఫిర్యాదులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దీక్షా నాయకులు జన్ను రవి మాదిగ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ మాట్లాడుతూ, "భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అవమానకరంగా ఉన్న వ్యాఖ్యలు సమాజంలో ఆవేదనకు కారణమవుతున్నాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వం, పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఈస్ట్ చంటి భద్రయ్య మాట్లాడుతూ "రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మా నిరసన పూర్తిగా శాంతియుతమైనది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చట్టబద్ధమైన మార్గంలో మా డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నాం" అని తెలిపారు. హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసినారూ. ఆవుల ప్రసాదను అరెస్టు చేసేంతవరకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ నిరసన కొనసాగిస్తామని దీక్షా నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి బొమ్మ కంటి రమేష్ వర్మ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల సుధాకర్ భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కోకన్వీనర్ నద్దునూరి రమేష్ దళిత నాయకులు చంటి భద్రయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసయ్య మాదిగ మాదుగుల రమేష్ ఎంఆర్పీఎస్ ములుగు మండల ఇన్చార్జి కాడపాక శ్యామ్ మాదిగ ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు లాదెళ్ల అశోక్ బోడ రాములు మాదిగ టిఎంఆర్పీఎస్ నాయకులు గద్దం భద్రయ్య మాదిగ మాల మహానాడు నాయకులు గుండాల రఘు అంబేద్కర్ ఈస్ట్ గుల్లగట్టు సంజీవ బి ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు అల్వాల రాజ్ కుమార్ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కనకం దాస్ కెవిపిఎస్ నాయకులు రత్నం ప్రవీణ్ జన్ను దేవేందర్ ఎజూఅ పార్టీ కార్యదర్శి జంపాల రవీందర్ ఎజూఅ మండల కార్యదర్శి ముత్యాల రాజు దళిత నాయకుడు రత్నం దామోదర్ కుర్రి దినాకర్ తంగేళ్ల మల్లన్న బోయిని సదయ్య మల్లం పెల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లపెల్లి సాంబయ్య బూతుకూరు బూత్కూరి రవి తదితరులు పాల్గొన్నారు

## ముదిగుంటలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ



**జైపూర్, నేటిధాత్రి:** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ముదిగుంటలోని వీర హనుమాన్ వినాయక మండపం వద్ద గురువారం కుంకుమ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడికి పసుపు,కుంకుమలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. తమ కుటుంబాలపై విఘ్నేశ్వరుడి కృప ఎల్లవేళలా ఉండాలని, కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని భక్తులు భక్తిపూర్వకంగా ప్రార్థించారు. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,ప్రజలకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా చూడాలని భక్తులు కోరుకున్నారు. కుంకుమ పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తుల రాకతో వినాయక మండపం ఆధ్యాత్మిక వాతావరణంతో సందడిగా మారింది.

## దేశాయిపేటలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



**చొప్పదండి, నేటిధాత్రి:** లయన్స్ క్లబ్ ఆఫ్ గోపాలరావుపేట, రేకుర్తి కంటి అస్పత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం సహకారంతో గ్రామంలోఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా గ్రామస్తులు నూటపది మంది పరీక్షలు నిర్వహించుకోగా నలభై తోమ్మిది మందికి ఆపరేషన్ అవసరం అవగా వారిని రేకుర్తి కంటి అస్పత్రి టెక్నిషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి అస్పత్రికి తరలించనైనది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ మోర భద్రేషం హాజరై గ్రామాలలో ఆపరేషన్ అవసరం ఉండి ఆపరేషన్ చేయించుకోలేని వారికి లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా చేయించడం జరుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గొడుగు అంజియాదవ్, సెక్రటరీ పాకాల మోహన్, కోశాధికారి మూల అనంతరెడ్డి, మైక్రో కేబినెట్ మెంబర్స్ గోలి మధుసూదనరెడ్డి, కర్ర శ్యాం సుందర్ రెడ్డి, రాంపల్లి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కర్ర రాజిరెడ్డి, డైరెక్టర్స్ ముదుగంటి రాజిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ఎడవెల్లి రాజిరెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ వడ్లకొండ తిరుమల కొమురయ్య, ఉప సర్పంచ్ సింగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హర్ష కళాశాలలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ



**మంచిర్యాల, నేటిధాత్రి:** వినాయక చవితిని పురస్కరించుకొని మంచిర్యాలలోని శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపంలో గురువారం కుంకుమ పూజ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ దంపతులతో పాటు మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పూజా కార్యక్రమంలో పాల్గొని లంబోదరుడికి కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు కుంకుమ పూజ విశిష్టతను భక్తులకు వివరించారు. గణేష్ నవరాత్రుల్లో కుంకుమ పూజ నిర్వహించడం వల్ల సకల శుభాలు, అష్టైశ్వర్యాలు,అఖండ సౌభాగ్యం సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసమని తెలిపారు. భక్తిశ్రద్ధలతో గణనాథుడి నామస్మరణ చేస్తూ కుంకుమ సమర్పించి పూజలు నిర్వహించడం ద్వారా విఘ్నాలు తొలగి కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొంటాయని వివరించారు. వినాయకుడి ఆశీస్సులతో విద్యార్థులు విద్యలో రాణించాలని,ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పోటు మనోహర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అరెల్లి అనిత,అధ్యాపకురాళ్లు మానస,దివ్య,శ్రావణి,విజయ, చైతన్య, మహిళా భక్తులు, కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



▶▶ **జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు భాస్కర్ రావు**

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి భాస్కర్ రావు ఆవిష్కరించి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారత దేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య ప్రజా పాలనలోకి ప్రవేశించిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ,స్వేచ్ఛ కోసం పోరాడిన యోధుల త్యాగాలకు నివాళులర్పించామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సంక్షేమం అభివృద్ధికి సమన్వయ ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.

మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, విద్య,వైద్యం, తాగునీరు, రహదారులు, ఉపాధి రంగాల్లో విస్తృత అభివృద్ధి పనులు ప్రభుత్వం చేస్తుందని అన్నారు. మహిళ స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్వావలంబక ప్రోత్సాహం, యువతకు నైపుణ్య శిక్షణ ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు ప్రజా ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. సంక్షేమం అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రతి కుటుంబ సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

# తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో భూ పోరాటాలు నిర్వహించాలి



**ములుగుటౌన్, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ స్థానిక ప్రజాసంఘాల కార్యాలయం లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ 'నీ బాంచెన్ దొరా,నీ కాల్మొక్త అంటూ దొరలు,భూస్వాములకు ఊడిగం జేసిన తెలంగాణ పేదోడిని ఆత్మగౌరవంతో నిలబెట్టి,బందూకులు చేతబట్టించి, నిరంకుశ పాలకులైన జాగీర్దార్లు, భూస్వాములు,పటేల్,పట్వారీలను వారి తాబేదార్లను గ్రామాల నుండి పట్టణాలకు పరుగులెత్తించిన మహత్తర పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని ఆ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని భూ పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు,1946 సెప్టెంబర్ నుండి 1951 అక్టోబర్ వరకూ ఐదేండ్ల పాటు తెలంగాణలో సాగిన .ఆ పోరాటంలో అసువులర్పించిన నాలుగు వేల మంది కమ్యూనిస్టు యోధుల త్యాగాల ఫలితమే.నైజాం రాచరిక ప్రభుత్వం రద్దు కావాలి,దున్నేవానికి భూమి ఇవ్వాలి, రైతాంగానికి భూమి హక్కులు ఇవ్వాలి, వెట్టిచాకిరీ రద్దు కావాలి, మాతృభాషలోనే విద్యాబోధన జరగాలనే ఆంధ్ర మహా సభ ప్రధాన డిమాండ్లతో ఈ పోరాటం జరిగిందనీ,ఈ పోరాట ఫలితంగా 10లక్షల ఎకరాల భూమి పంచబడింది.3వేల గ్రామాలలో ప్రజారాజ్యం ఏర్పడింది.భూమిశిస్తులు రద్దు చేయబడినాయి.వెట్టిచాకిరీ రద్దయింది.అప్పటి వరకూ నిర్భంధంగా అమలు జరిగిన ఉర్దూ భాషలో విద్యాబోధన రద్దు చేయబడి తెలుగు సంస్కృతి పునరుద్దరించ బడింది.అక్రమంగా రాసుకున్న అప్పుల పత్రాలు రద్దయ్యాయి.ఇంకా అనేక ఘన విజయాలు సాధించిన చరిత్ర తెలంగాణ పోరాటానిది.నిజాం సంస్థానమంటే నేటి తెలంగాణ ప్రాంతమేగాక మహారాష్ట్రలోని 5 జిల్లాలు, కర్నాటకలోని 3 జిల్లాలు కలిసి ఉన్న ప్రాంతంగా ఉండేది.200 సంవత్సరాలుగా నిజాం వంశస్థులే ఈ ప్రాంతాన్ని పాలించారు. చివరి రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1948 సెప్టెంబర్ 17న భారత సైన్యాలకు లొంగిపోయేదాకా పాలించాడు.ఈ ప్రాంతంలో 5కోట్ల 30లక్షల ఎకరాల భూమి ఉంది.దీనిలో 3కోట్ల ఎకరాలు ప్రభుత్వానికి శిస్తు చెల్లించే దివానీ భూమిగా ఉండేది.కోటి 50లక్షల ఎకరాల భూమి జాగీర్దార్లు, జమీందార్లు,అగ్రహారీకుల కింద ఉండేది.ఈ భూములపై శిస్తులు విపరీతంగా ఉండేవి. శిస్తులు కట్టలేక రైతులు భూములు వదులుకునేవారు, ఆనాడు సర్వత్రా అమలు జరిగిన దోపిడీ రూపం. భూస్వాములు,దొరలు,పటేల్, పట్వారీలు ఇతర పెత్తందార్ల ఇండ్లలో దళితులు పారిశుద్యపనులు ఉచితంగా చేయాలి. చెప్పులు,తోలుతో చేసే వ్యవసాయ పరికరాలు ఉచితంగానే ఇవ్వాలి. రజకులు బట్టలు ఉతకటం,పల్లకీలు, మేనాలు మోయటం ఉచితంగా చేయాలి.నేత పనివారు ఉచితంగా బట్టలు ఇవ్వాలి.గీత పనివారు వారికి కేటాయించిన చెట్లకు కల్లుగీసి పోయాలి. ఇంకా ఇతర చేతివృత్తుల వారు కూడా ఈ ఉచిత సేవలు అందించాలి. గ్రామంలోకి బయటి నుండి వచ్చే అధికారులందరికీ కూడా ఈ సేవలందించాలి.పండుగలు,పబ్బాలు, దొరల,దొరసానుల జన్మదినాలు,ఇతర దినాలు వస్తే ఈ చాకిరీ,నజరానాలు ఇంకా ఎక్కువగా చేయాలి.నిజాం పాలనలో స్త్రీల దుస్థితి వర్ణనాతీతం. పేదవాడికి పెండ్లయితే భార్యను ముందు ఊరి దొరకు అప్పగించాలి. భూస్వాముల పొలాల్లో పనిజేసే మహిళలు పిల్లలకు పాలిచ్చి రావటానికి ఇంటికి వెళ్లాలంటే పాలుతాగే పిల్లలున్నారని భూస్వామికి 'నమ్మకం' కలిగించేందుకు రొమ్ముల నుండి పాలు పిండి చూపించాల్సి వచ్చేది.ఇక గుండాల,రజాకార్ల అత్యాచారాలకు అంతే లేదు.నిజాం సంస్థానంలో ప్రజల ఈ దుర్భర జీవితాలకు చరమగీతం పాడేందుకు ఆంధ్రమహాసభ ఆవిర్భవించి భూమిపోరాటాలు నిర్వహించి, నిజాం పాలన అంతమొందించాలనే రాజకీయ పిలుపులిచ్చిన సమరశీల సంస్థగా ఎదిగింది. కమ్యూనిస్టు యువకులు అనేక మంది ఈ సంఘంలో చేరి సంఘటితమయ్యారు,పంట కళ్ళాలపై భూస్వాముల గుండాలు దాడిచేసి పంట ఎత్తుకెళ్లటాలు ఆనాడు ముఖ్య సమస్యగా ముందుకొచ్చింది. వరంగల్ జిల్లా కిష్టాపురంలో ఓరుగంటి మల్లమ్మ,సాయిలు కూతురు ఐలమ్మ. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యకు ఇచ్చి పెండ్లి చేసారు.ఆనాడు చాకలి కులానికి బట్టలు ఉతికే వృత్తే జీవనాధారంగా ఉండేది.కానీ ఐలమ్మ ఆత్మాభిమానంతో భూమి సాగు జేసుకుని రైతుగా బతకాలని నిర్ణయించుకుంది.ఆ గ్రామ భూస్వామి దగ్గర 4ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం ప్రారంభించింది.'ముట్టు గుడ్డలుతికి, ఇండ్లలో అన్నం అడుక్కుని బతికే చాకల్ది' రైతుగా మారటాన్ని పెత్తందార్లు భరించలేకపోయారు.ఎలాగైనా ఆమె వ్యవసాయం ఆపాలనే పన్నాగంతో దేశ్‌ముఖ్ ఆదేశాలతో పట్వారీ రికార్డులు తిరగరాసారు.పండిన పంట కాజేయటానికి ప్రయత్నించారు.ఐలమ్మ ప్రతిఘటించింది.అప్పటికే ఆప్రాంతంలో పనిజేస్తున్న 'సంఘం'లో చేరింది.ఐలమ్మ ఇల్లే సంఘం ఆఫీసు అయింది.భీమిరెడ్డి నర్సింహారెడ్డి నాయకత్వంలో దళం వెళ్లి ఐలమ్మ పంటను రక్షించి ఆమె ఇంటికి చేర్చింది.భీమిరెడ్డి తదితరులపై కేసు పెట్టి చిత్రహింసలు పెట్టారు.ఇది మొదటి తిరుగుబాటు. ఈ తిరుగుబాటు ప్రదర్శించిన మొదటి మహిళ ఐలమ్మ 'చాకలి ఐలమ్మ'గా చరిత్ర ప్రసిద్ధి కెక్కింది. ఈ ఘటనతో తెలంగాణ వ్యాపితంగా రైతాంగానికి ధైర్యం వచ్చింది.ఎక్కడికక్కడ భూస్వాములు,దొరల పంట దోపిడీకి వ్యతిరేకంగా 'ఈ భూమి మనదిరో... ఈ పంట మనదిరో' అనే మహోద్యమం ప్రారంభమైంది.దొరలు బెంబేలెత్తారు. ఎలాగైనా ఉద్యమాన్ని దెబ్బగొట్టాలనే కుట్రలు చేసారు.సంఘం నాయకులను మట్టుబెట్టి ప్రజలను బెదరగొట్టొచ్చనే కుయుక్తులు పన్నారు.1946 జులై 4న కడవెండిలో భూస్వాముల దౌర్జన్యాలను నిరసిస్తూ సాగుతున్న ప్రదర్శనపై గుండాలు దాడిచేసారు.గురిపెట్టి కాల్పులు జరిపారు.ప్రదర్శనకు నాయకత్వం వహిస్తున్న సంఘం నాయకుడు దొడ్డి కొమరయ్య అమరుడయ్యాడు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజలకోసం ప్రాణాలర్పించిన మొదటి వీరుడు దొడ్డి కొమరయ్య.ఈ ఘటనతో తెలంగాణ ప్రజానీకం ఆగ్రహంతో ఊగిపోయింది.'దొర ఎవడురో...దొర పీకుడేందిరో...'అనే స్థాయికి ఉద్యమం చేరింది.ఆయుధాలు చేబట్టయినా నిజాం దౌర్జన్యాలను అడ్డుకోవాలనే నిర్ణయానికి ప్రజానీకం వచ్చింది.ప్రజాభీష్టానికి అనుగుణంగా సెప్టెంబర్‌లో సాయుధ పోరాట పిలుపు ఇవ్వబడింది.ఐదేండ్లు సాగిన ఈ పోరాటం అనేక విజయాలు సాధించి 1951 అక్టోబర్ 21న విరమించ బడింది.ఈ మహత్తర పోరాటాన్ని వక్రీకరించటానికి నేడు బీజేపీ ప్రయత్నిస్తోంది.ఇది ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు జరిపిన పోరాటంగా చిత్రిస్తోంది.ఇది హాస్యాస్పదం ప్రజలు భూస్వాములు, దొరల ఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమిది.45వేల ఎకరాల విస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రా రెడ్డి ముస్లిమా? ఆయన హిందువే కదా, లక్షా 40వేల ఎకరాల జన్నారెడ్డి ప్రతాపరెడ్డి ముస్లిమా? లక్ష ఎకరాల కల్లూరు భూస్వామి రాఘవరావు ముస్లిమా? ప్రజల్ని పీడించిన వీరంతా హిందువులే, మరోవైపు ఈ రాచరికానికి వ్యతిరేకంగా తన భూమి కోసం పోరాడి ప్రాణాలిచ్చిన బందగీ ముస్లిం ,నిజాం వ్యతిరేక రాతలు రాసాడని రజాకార్లు చేతులు నరికి చంపిన జర్నలిస్టు షోయబుల్లా ఖాన్ ముస్లిం, ఈ పోరాటంలో ముందువరసలో పాల్గొన్న ప్రముఖ నాయకుడు ముఖ్దూం మొహియుద్దీన్ ముస్లిం కాదా? వీరంతా ముస్లిం అయిన నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు,ఇంకా వందల వేల మంది ముస్లింలు ఈ పోరాటంలో పాల్గొన్నారు.అందువల్ల ఇది మత పోరాటం కాదు, రాజరికనికి వ్యతిరేక వర్గ పోరాటం,ఈ వాస్తవాలు బీజేపీ నాయకులకు తెలియక కాదు.కానీ తెలంగాణలో రాజకీయంగా బలపడటం కోసం వారు ఈ కుటిల ప్రయత్నాలు సాగిస్తున్నారు. తెలంగాణలో ప్రజలందరికీ అవగాహన ఉన్న సాయుధ రైతాంగ పోరాటాన్ని మతాల మద్య పోరాటంగా చిత్రీకరించి విభజన రాజకీయాలు చేసే బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అలాగే రాష్ట్ర ముఖ్య మంత్రి నిజాం నావాబు గొప్ప పాలనా దక్షకుడని కొనియాడడం లో పెద్ద ఆచార్యం ఏమిలేదని ఎన్నికల్లో అధికారం కోసం ఎన్నో హామీలు ఇచ్చిన అమలులో మొండి చెయ్ చూపిస్తున్నారని ప్రజల హక్కులు సాధించుకోడానికి ఆ మహత్తర సాయుధ పోరాట స్ఫూర్తితో రాబోవు కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూమిలేని పేద ప్రజలందరినీ సమీకరించి భూ పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి ములుగు మండల బాధ్యులు రత్నం ప్రవీణ్ వెంకటాపురం మండల కార్యదర్శి అలువల ఐలయ్య ములుగు మండల కమిటీ సభ్యులు కొర్ర రాజు గుండెబోయిన రవి గౌడ్ వెంకటాపురం మండల కమిటీ సభ్యుడు పసుల కోటయ్య మల్లంపల్లి మండల కమిటీ సభ్యులు జన్ను దేవేందర్ పార్టీ నాయకులు కొడిపాక చంటీ జాగటి రవితేజ లతో పాటు 100 మంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థులు తీసుకోవాలి



**ములుగుటౌన్, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అందించిన స్ఫూర్తిని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రత్నం రాజేందర్ అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ అధ్యక్షత సెమినార్ నిర్వహించడం జరిగింది సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రత్నం రాజేందర్ ఆయన మాట్లాడుతూ, భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన పోరాటం చారిత్రాత్మకమైనదని అన్నారు.నేటి విద్యార్థులు చరిత్రను అధ్యయనం చేయడంతో పాటు విద్య అందరికీ అందుబాటులో ఉండేలా, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసేలా తమ గొంతును వినిపించాలని ఇప్పుడు ఉన్న బీజేపీ పాలక పార్టీ లు శాస్త్రయ అంశాలు పుస్తకాలో తీసివేయడం విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడాలని అన్నారు.విద్యా రంగంలో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థులు ముందుకు సాగాలని రత్నం రాజేందర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుగ్గిల స్టాలిన్ , ప్రణయ్, నవ్యశ్రీ, 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు

# బెల్ట్ షాపులు,గుట్కా, మత్తు పానీయాలపై సంబంధిత అధికారులు నిఘా ఉంచాలి

▶▶ పివైఎల్ జిల్లా అధ్యక్షులు పూనేం మంగయ్య డిమాండ్...




**గుండాల, నేటిధాత్రి:** పోతిరెడ్డిగూడెం, మటంలంక గ్రామాల్లో గురువారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో బ్యానర్ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో గుండాల మండల అధ్యక్షులు ఊకే శ్రావణ్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు పూనేం మంగయ్య మాట్లాడుతూ గుండాల మండలంలో యువత మేలుకో ఆరోగ్యం కాపాడుకో అనే కోణంలో వందేళ్ల జీవితాన్ని 20,25 సంవత్సరాలకే అంతం చేసుకుంటున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. మండలంలో డ్రగ్స్, గంజాయి,మత్తు పానీయాలు పల్లెల్లో బాగా ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సారా,గుడుంబా తయారీ స్థావరాలపై సంబంధిత అధికారులు నిఘా ఉంచాలని,అలాగే వైన్స్ షాపుల దగ్గర ఎమ్మార్పీ రేట్లకే మద్యం అందించాలని, బెల్ట్ షాపుల మాఫియాను నిలిపివేయాలని, మండలంలో ఎక్కడబడితే అక్కడ పరిమితికి మించి ఉన్న బెల్ట్ షాపులను తగ్గించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కల్తీ సుదర్శన్,కుంజా నరేష్,పోతిరెడ్డిగూడెం గ్రామ ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ నాయకులు, అధ్యక్ష, కార్యదర్శులు పూనేం చలపతిరావు, వాగబోయిన కృష్ణ, మటంలంక గ్రామ పివైఎల్ అధ్యక్ష కార్యదర్శులు కుంజా శేఖర్, వెంకటేశ్వర్లు గ్రామ కమిటీ సభ్యులు కుంజ రమేష్ కుంజ సత్యం. ఈసం సందీప్, ఆరెం రమేష్, ఊకే శోభన్ బాబు, ఊకే సంపత్ కుమార్, ఆగబోయిన శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

▶▶ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం...

▶▶ స్వచ్ఛందంగా రక్తదానం చేసిన 52 మంది యువకులు...



**నర్సంపేట, నేటిధాత్రి:** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, జాతీయ, రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా నర్సంపేటలో బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గరికపాటి మోహన్ రావు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన నాయకుడు, 140 కోట్ల భారతీయులకు ఆశాకిరణం మోదీ అని కొనియాడారు. అవినీతి రహిత పాలన అందిస్తున్న మోదీ జన్మదినాన రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం అజ్మీరా సీతారాం నాయక్ మాట్లాడుతూ, మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని, పేదలు, గిరిజనుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ స్ఫూర్తితో నిర్వహించిన ఈ శిబిరంలో 52 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారని తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ, సహకరించిన వైద్య బృందానికి మరియు విచ్చేసిన నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నర్సంపేట నియోజకవర్గంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 28వ వార్డు కౌన్సిలర్ జూలూరి రోజా రాణి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకుడు గడ్డం ఆంజనేయులు, నియోజకవర్గ నాయకుడు జూలూరి మనీష్ గౌడ్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, దుగ్యాల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షుడు అంబేత్కర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



▶▶ బుద్ధారం పాఠశాల తనిఖీ చేసిన సర్పంచ్ శ్రీలత అశోక్...

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం బుద్ధారం గ్రామంలోవిద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని బుద్ధారం సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్ అన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలను గురువారం గ్రామ సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజనం నాణ్యతను స్వయంగా తెలుసుకున్నారు.విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని ప్రతిరోజూ విద్యార్థులకు అందించాలని తెలిపారు. వంటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, భోజనం తయారీలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు వారికి పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు.

# కబ్జా చేసిన అసైన్డ్ భూములను పేదలకే పంచాలి

▶▶ 8 వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకోవాలి..

▶▶ బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే పోరాటం తప్పదు...


▶▶ భాజపా జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి...



**సిరిసిల్ల, నేటధాత్రి:** సిరిసిల్ల నియోజకవర్గంలో కబ్జాకు గురైన 8 వేల ఎకరాల అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి డిమాండ్ చేశారు. సిరిసిల్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక శాసనసభ్యుడు, ఆయన అనుచరులు దళితులు, బలహీనవర్గాలకు చెందిన సుమారు 8 వేల ఎకరాల అసైన్డ్ భూములను కబ్జా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభలో వెల్లడించిన విషయాన్ని గోపి గుర్తుచేశారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించినప్పటికీ స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఇప్పటికే అధికారులు 2,400 ఎకరాల భూమిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్నారని, ఆ భూములకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. భూ ఆక్రమణలకు పాల్పడిన వారిపై ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు? ఎంతమందిపై చర్యలు తీసుకున్నారు? అనే విషయాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు.ప్రభుత్వం ఏర్పడి ఇంతకాలం గడిచినా బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో అసైన్డ్ కమిటీ ఛైర్మన్‌గా స్థానిక ఎమ్మెల్యే ఉంటారని, ఆయనకు తెలియకుండా భూముల పంపిణీ ఎలా జరిగిందో, ఇందులో అధికారుల పాత్ర ఎంత ఉందో తేల్చాలని కోరారు.అసైన్డ్ భూముల అక్రమాలకు కారణమైన స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి కబ్జాకు గురైన 8 వేల ఎకరాల భూమిని రికవరీ చేసి నిరుపేదలకు అందించాలని, లేనిపక్షంలో భాజపా ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటం చేపడతామని గోపి హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారి జన్మదినం సందర్భంగా ములుగులో సేవా కార్యక్రమాలు

▶▶ ములుగు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ -- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ....



**ములుగుటౌన్, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా ములుగు జిల్లాలో నెల రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ నాయకులు తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు ఈ సేవా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ పార్క్‌లో గల మున్సిపాలిటీ అతిథి గృహం లో మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి, వారికి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ గరికపాటి మోహన్ రావు గారు హాజరై, పారిశుద్ధ్య కార్మికులకు తన చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ పట్టణ పరిశుభ్రత కోసం అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని, వారి సేవలను గుర్తించి గౌరవించడం సమాజ బాధ్యత అని అన్నారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 76వ జన్మదినం సందర్భంగా ఆయనకు ములుగు జిల్లా ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ ద్వారా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం ములుగు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా మాజీ అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజ్మీరా కృష్ణవేణి, భూక్య జవహర్ లాల్,సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ నగరపు రమేశ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి,జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, మేడిశెట్టి ఓమ్రా, భర్తాపురం నరేష్,కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, చందా జ్యోతి, అంతి రెడ్డి రమాదేవి, రేవతి, నిర్మల, మోర్చా అధ్యక్షులు కొర్ర సుమలత, మాదరి శ్రీకాంత్, దండిగ వెంకన్న, మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు, బైకాని మహేందర్, మమన్, సంపత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ములుగు జిల్లాలో ప్రజాసేవ, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, సామాజిక సేవలకు సంబంధించిన మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు బీజేపీ జిల్లా నాయకులు తెలిపారు.

# బీఆర్ఎస్ గుర్తింపు రద్దు చేయాలి

▶▶ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, తాతా మధు సభ్యత్వాలపైనా చర్యలు తీసుకోవాలి....

▶▶ ఎన్నికల సంఘానికి ఆధారాలతో ఫిర్యాదు...

▶▶ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, రేగుంట సునీల్ మాదిగ....



**హైదరాబాద్, నేటిధాత్రి:** బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని, కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, తాతా మధు సభ్యత్వాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ తెలంగాణ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. గురువారం ఎన్నికల సంఘం అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. తాతా మధు వ్యాఖ్యలపై ఫిర్యాదు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దళిత సామాజిక వర్గానికి చెందిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని రామకృష్ణ ఆరోపించారు. ఈ ఘటనపై కేసు కూడా నమోదైందని తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు, ఇతర ఆధారాలను ఎన్నికల సంఘానికి అందజేసినట్లు చెప్పారు. ఫామ్‌హౌస్ ఘటనపైనా ఆధారాలు తాతా మధు వ్యాఖ్యలపై కేసీఆర్‌ను వివరణ కోరేందుకు దళితులు ఆయన ఫామ్‌హౌస్‌కు వెళ్లిన అనంతరం, వారు వెళ్లిన ప్రాంతాన్ని పసుపు నీటితో శుద్ధి చేశారని ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను కూడా ఎన్నికల సంఘానికి సమర్పించినట్లు తెలిపారు. సమగ్ర విచారణ జరపాలి రాజకీయ పార్టీలు రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలు, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్నాయా లేదా అన్నదానిపై సమగ్ర విచారణ జరపాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ గుర్తింపు రద్దుతో పాటు సంబంధిత నేతల సభ్యత్వాలపైనా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. దళితుల గౌరవానికి న్యాయం చేయాలి దళితులను అవమానించేలా జరిగిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని రేగుంట సునీల్ మాదిగ కోరారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కు, దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందన్నారు. దళితుల గౌరవానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# సహచర డ్రైవర్ కుటుంబానికి జనతా క్యాబ్ గ్రూప్ అండ



**వరంగల్, నేటిధాత్రి:** ఆర్థిక ఇబ్బందులతో వరంగల్ లేబర్ కాలనీకి చెందిన గొల్లన సతీష్ మృతి చెందడంతో ఆయన కుటుంబం విషాదంలో మునిగిపోయింది. సతీష్‌కు ఇద్దరు కుమార్తెలు ఉండగా, ఒకరి వయసు 10 సంవత్సరాలు, మరో చిన్నారి వయసు 7 సంవత్సరాలు. సతీష్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న జనతా క్యాబ్ గ్రూప్ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. సహచర డ్రైవర్ కుటుంబానికి రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన జనతా క్యాబ్ గ్రూప్ సభ్యులు, భవిష్యత్తులోనూ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుకు తోడుగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని తెలిపారు.

# ఘనంగా దుర్గంపేటలో మోదీ జన్మదిన వేడుకలు

▶▶ డ్రగ్స్ ఫ్రీ యూత్ కోసం దామెరలో 4కే రన్...

▶▶ జాతీయ జెండా ఊపి ప్రారంభించిన డాక్టర్. పెసరు విజయ్ చందర్ రెడ్డి...



**పరకాల, నేటిధాత్రి:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోది జన్మదినం సందర్భంగా దామెర మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ ఫ్రీ ఇండియా సేవ్ యూత్ నినాదంతో 4కే రన్ నిర్వహించారు. దామెర క్రాస్‌లోని డిస్నీలాండ్ హైస్కూల్ నుంచి ఊరుగొండ వరకు నిర్వహించిన ఈ రన్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పెసర విజయ్ చందర్ రెడ్డి జాతీయ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నరేంద్ర మోదీ గారి జన్మదినం, విశ్వకర్మ జయంతి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం దుర్గంపేట గ్రామంలో నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్,ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి,ముత్యాల శ్రీనివాస్ గౌడ్,కోగిల్వాయి సర్పంచ్ చుక్క వనిత మహేందర్,పసరగొండ సర్పంచ్ కొట్టే శ్రీవాణి రమేష్,తక్కలపాడు ఉప సర్పంచ్ బండారి ప్రభాకర్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పున్నం వేణు,పెద్దపల్లి కిసాన్ మోర్చా జిల్లా ఇన్చార్జి వీసం రమణారెడ్డి,నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్,జిల్లా నాయకులు పిట్టల రమేష్,ఇర్సన్ల సదానందం,జిల్లా ఆర్టిఏ కన్వీనర్ యదులాపురం శ్రవణ్,ప్రదీప్ రెడ్డి డిస్నీలాండ్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు డి.రాకేష్,డి.దినేష్,మండల ప్రధాన కార్యదర్శులు సూర చందర్,గండు ముఖేష్,సోషల్ మీడియా కన్వీనర్ ముత్యాల రాజశేఖర్,కార్యక్రమ కన్వీనర్ దామసాని మనోజ్ రెడ్డి,కోకన్వీనర్ కొత్తపల్లి శివ,శక్తి కేంద్ర ఇన్చార్జిలు ఎక్కలదేవి రమేష్,గోగుల సమ్మిరెడ్డి,గండు పరశురాం,పెరిక శ్రీనివాస్,నాయకులు ఎద్దులాపురం శ్రీనాథ్,గోంగూర ప్రసాద్,దిలీప్,శ్రవణ్,విగ్నేష్,బన్నీ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్రలో మహోన్నత ఘట్టం.. ప్రజాపాలనకు మార్గదర్శకం.

▸▸జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

▸▸ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

▸▸ములుగులో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.



**ములుగు, నేటిధాత్రి:** తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 మహోన్నత ఘట్టమని, నాటి పోరాట స్ఫూర్తి ప్రజాపాలనకు మార్గదర్శకమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జిల్లా ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, సెప్టెంబర్ 17వ తేదీకి భారతదేశ, తెలంగాణ చరిత్రలో విశిష్టమైన స్థానం ఉందన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నాటి హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కాలేదని తెలిపారు. నిరంకుశ పాలనతోపాటు రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు వీరోచితంగా పోరాడారని గుర్తుచేశారు. రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువత ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అస్తిత్వాన్ని చాటిన ఈ చారిత్రక సందర్భాన్ని ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. నాటి పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే వారికి అందించే నిజమైన నివాళి అని తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటికి తక్షణ పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రైతుల సంక్షేమం, మహిళల ఆర్థికాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, సాగునీటి సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు.ములుగు జిల్లాలో మొదటి విడతలో 5,201 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 4,979 ఇండ్లకు మార్కింగ్ పూర్తి చేసి, 1,850 ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. రెండో విడతలో మరో 2 వేల ఇండ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గుడిసెలు లేని ములుగు జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిజమైన అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించనున్నట్లు తెలిపారు.మహాలక్ష్మి పథకం ప్రారంభమైన నాటి నుంచి జిల్లాలో 2 కోట్ల 33 లక్షల 89 వేల 601 మంది మహిళలు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించారని, తద్వారా రూ.172 కోట్ల 6 లక్షలు ఆదా చేసుకున్నారని వివరించారు. మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, గ్రామీణ రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు. ములుగు జిల్లా అభివృద్ధి ప్రస్థానంలో ఘట్టమ్మ వద్ద నిర్మించిన పైలాన్ ప్రాజెక్ట్ కలికితురాయిగా నిలిచిందన్నారు. నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం అందుబాటులోకి రావడంతో ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు ఒకేచోట సులభంగా లభిస్తున్నాయని తెలిపారు.ఏజెన్సీ, మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి వెల్లడించారు. విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరచడంతోపాటు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ స్ఫూర్తితో అధికారులు మరింత అంకితభావంతో పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములై జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీ, రెవెన్యూ డివిజనల్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రవిచందర్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, వయోవృద్ధులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వివో సంఘాల పై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైంది

▸▸వివో సంఘాల ఎన్నికలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాలి...

▸▸8.10. సంవత్సరాల నుండి ఒక్కరిద్దరు అధ్యక్షులుగా కొనసాగుతూ నారు...

▸▸అధికారుల సమక్షంలోనే ప్రశ్నించిన వారిని కొడుతున్నారు...

▸▸ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి...

▸▸లక్షల రూపాయలు దోసుకుంటున్నారు...



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మాట్లాడుతూ జిల్లాలో 12 మండలాల్లో 364 మహిళా సంఘాలు ఉన్నాయి వివో సంఘాల ఎన్నికలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాలి అలా ఎన్నికలు జరపకుండా ఒకవేల జరిపిన ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న8,10 సంవత్సరాల నుండి ఒకరిద్దరూ అధ్యక్షులుగా కొనసాగుతూ లక్షల రూపాయలు దోచుకుంటున్నారు.అధికారుల సమక్షంలోనే ప్రశ్నించిన వారిని కొడుతున్నారు.అధికారులు మహిళా సంఘాల అధ్యక్షులు ఒకటై ఈ దారుణాలకు పాల్పడుతున్నారు.మహిళా సాధికారత అంటే మహిళలను కొట్టుడేనా? ప్రజాధనం దొంగిలించుడేనా?అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువై ప్రజాధనం వృధా అవుతుంది.జిల్లాలో అన్నిచోట్ల సమగ్ర విచారణ జరిపించి పారదర్శకంగా ఎలక్షన్లు పెట్టి ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత జిల్లా కలెక్టర్, డిపిఎం, మహిళా సంఘాల అధికారుల పైన ఉంది.ఈ విషయాన్ని ఉదాసీనంగా వదిలివేస్తే ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్, ఇంజపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మార్పీఎస్ నిరసన

హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దగ్ధం...



**గీసుగొండ, నేటిధాత్రి:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ హమారా ప్రసాద్‌పై ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఆయన రచించిన పుస్తకాన్ని విడుదల చేయకుండా నిలిపివేయాలని, ఇప్పటికే ముద్రించిన ప్రతులను స్వాధీనం చేసుకుని హమారా ప్రసాద్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ మహానగరపాలక సంస్థ 15వ డివిజన్ గొర్రెకుంటలో దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్లైమెంట్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలతో పుస్తకం రాయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదని, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని పేర్కొన్నారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలు కోట్లాది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని క్లైమెంట్ అన్నారు. సంబంధిత పుస్తకాన్ని విడుదల చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే ముద్రించిన పుస్తక ప్రతులను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. హమారా ప్రసాద్ బహిరంగంగా క్షమాపణ చెప్పే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేదాశి ప్రేమ్‌సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సురేష్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి ఏ.లగొండ ప్రవీణ్, విలీన గ్రామాల అధ్యక్షుడు ల్యాధల్ల చిన్ని, గీసుకొండ మండల అధ్యక్షుడు బరిగల యాకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడిపాక సంజీవ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోట బాబు, ఆటో యూనియన్ నాయకుడు కట్కూరి రాజయ్య, కోయిల సాల్మన్, మచ్చ కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీఎం మోడీ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు

గణపురం మండల కన్వీనర్ మంద మహేష్








**గణపురం, నేటిధాత్రి:** తెలంగాణ వివోచన దినోత్సవం సందర్భంగా గణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఘనపురం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనపురం బీజేపీ మండల పార్టీ కన్వీనర్ మంద మహేష్ జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.అలాగే ఈరోజు భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా గణపురం పీఎం శ్రీ మోడల్ స్కూల్ నందు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాలుగా ఈ దేశానికి సేవలందిస్తున్న సూచికగా 25 మొక్కలు నాటడం జరిగింది ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరూ కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య బిజెపి సీనియర్ నాయకులు సోమ దామోదర్ బోడ్డుల మొగిలి మాదాసు మొగిలి, ఎన్నిండ్ల సమ్మయ్య, నాయకపు నర్సింహ రాములు, గోరంటాల రాజయ్య, మాడిశెట్టి సాంబశివుడు, బడిగ భద్రయ్య అలాగే మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తిరుపతి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.




ప్రధాని మోడీ 76 జన్మదినం సంధర్బంగా...

**సిరిసిల్ల, నేటిధాత్రి:** భారత ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపితో పాటు పలువురు రక్తదానం చేశారు. ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం గోపి మీడియాతో మాట్లాడారు...భారత దేశాన్ని విశ్వగురుగా మారుస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సంధర్బంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో రక్తదాన కార్యక్రమం నిర్వహించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. ప్రధాని 76 వ జన్మదినాన్ని పురస్కరించుకుని 76 మందితో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం నిర్వహించారు. రానున్న రోజుల్లో నరేంద్ర మోడీ దేశాన్ని మరింత అభివృద్ధి చేసేలా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. దేశ ప్రజల కోసం సమయాన్ని కేటాయిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళు న్నారని పేర్కొన్నారు. ప్రధాని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ రోజు సాయంత్రం దేశవ్యాప్తంగా ఆశీర్వాద దీపాన్ని వెలిగించాలన్న పిలుపు మేరకు జిల్లాలో ఆశీర్వాద దీపాన్ని వెలిగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డీసీపీ ఎగడి భాస్కర్,అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మశ్రీ నౌండ్ల సంతోష్ చారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్,డీసీపీ ఎగడి భాస్కర్ మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడి విశిష్టత,విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ప్రాధాన్యత, కార్యక్రమం అందించే సందేశాన్ని వివరించారు.సమాజ అభివృద్ధిలో విశ్వకర్మ వర్గాల వృత్తి నైపుణ్యం,సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మశ్రీ నౌండ్ల సంతోష్ చారి విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ నుంచి మంచిర్యాల జగదాంబ కాంప్లెక్స్ వరకు సుమారు 300 మంది సభ్యులతో బైక్ ర్యాలీ నిర్వహించారు.విశ్వకర్మ భగవానుడి నామస్మరణతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది.ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర నాయకులు ఎర్రోజు వేణుగోపాల చారి,తంగేళ్లపల్లి అరుణ్ కుమార్ చారి,రంగు ప్రకాష్,స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మవరం బ్రహ్మయ్య,కార్యదర్శి మునిగంటి హనుమయ్య చారి, కోశాధికారి కొక్కొండ రమణయ్య చారి,అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కోటోజు రమేష్, ప్రధాన కార్యదర్శి గుండు రమేష్, కోశాధికారి పండారి రమణ, అధికార ప్రతినిధి మియాపురం లక్ష్మణ్,కార్యనిర్వాహక అధ్యక్షుడు పెద్దపెల్లి మధు, సంయుక్త కార్యదర్శి సతీష్, శ్రీరామోజు నాగేందర్,ప్రవీణ్, ఉపాధ్యక్షులు శ్రీరామోజు సంతోష్,శ్రీరామోజు రాజమౌళి, మహిళా అధ్యక్షురాలు శ్రీరామోజు సాంబలక్ష్మి, మంచిర్యాల మండల అధ్యక్షుడు రావుల రమేష్, కార్యదర్శి పాంచాల రమేష్,ఉపాధ్యక్షులు పెద్దపేట శ్రీధర్,జైరావ్ చారి, పెద్దోజు అనిల్,కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు పెద్దోజు హనుమంతు, మియాపురం వీరాచారి, శ్రీరామోజు రమేష్ చారి,సజ్జనపు రామచందర్ చారి, గొల్లపల్లి రామానందచార్యులు,నూతి తిరుపతి చారి,బాలిక కుమార్ చారి,తుమోజు రవికిరణ్ చారి, బిజ్జాల విజయ్ కుమార్ చారి, మునిగంటి రమేష్ చారి, మండల అధ్యక్షుడు మునిగంటి శ్రీనివాస్ చారి,ప్రధాన కార్యదర్శి నౌండ్ల ప్రసాద్ చారి తదితరులు పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**ఆళ్లపల్లి, నేటిధాత్రి:** ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుతారి రమాదేవి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం గ్రామ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుతారి రమాదేవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మర్కోడు గ్రామ శాఖ అధ్యక్షుడు కోనేటి వీరభద్రాచారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇందు కుమార్, ఉపాధ్యక్షుడు లాలు, మహిళా నాయకురాలు ఎస్కే పర్వీన్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



27 మంది ఉపాధ్యాయులకు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కారం.

**చందుర్తి, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నలుగురు, మండల స్థాయిలో ఎంపికైన 23 మంది కలిపి మొత్తం 27 మంది ఉపాధ్యాయులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, అభ్యసన సామర్థ్యాల పెంపు, సృజనాత్మకతను వెలికితీయడం, సర్వతోముఖ వికాసానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. వినూత్న బోధనా పద్ధతులను అనుసరిస్తూ నాణ్యమైన విద్య అందించడంలో ఉత్తమ ఉపాధ్యాయులు చూపుతున్న అంకితభావం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులను ఎప్పటికీ మర్చిపోలేరు: ఎంపీడీఓ రాధా ఎంపీడీఓ రాధా మాట్లాడుతూ తన భర్త కూడా ఉపాధ్యాయుడిగా పనిచేశారని గుర్తుచేశారు. ఉపాధ్యాయులు పదవీ విరమణ చేసిన తర్వాత కూడా పూర్వ విద్యార్థులు వారిని కలవడానికి వస్తుంటారని తెలిపారు. జీవితంలో ఎంతోమందిని కాలక్రమేణా మరిచిపోయినా, తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను మాత్రం విద్యార్థులు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలతో పాటు విలువలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ప్రవర్తనను విద్యార్థులకు నేర్పుతారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో ప్రత్యేక గౌరవం ఉందన్నారు. అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి ప్రత్యేకమైనది: ఏఎంసీ చైర్మన్ చిలుకల తిరుపతి ఏఎంసీ చైర్మన్ చిలుకల తిరుపతి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. మంచి ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించే పాఠం విద్యార్థి జీవితాంతం గుర్తుండిపోయేలా ప్రభావం చూపుతుందని తెలిపారు. సమాజానికి అవసరమైన మంచి పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 27 మందికి నిర్వహించిన ఈ సన్మానం వారి సేవలకు సమాజం అందిస్తున్న గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుల గుర్తింపు స్ఫూర్తిదాయకం: ఎంఈఓ వినయ్ కుమార్ మండల విద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ద్వారా విద్యార్థుల కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను అనుసరించాలని సూచించారు. ప్రస్తుత విద్యా రంగంలో సాంకేతికత, సృజనాత్మకత, వినూత్న బోధనా విధానాలకు ప్రాధాన్యం పెరుగుతోందని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయుల కృషి ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మరింత బాధ్యతతో పనిచేస్తాం: ఉత్తమ ఉపాధ్యాయులు సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గౌరవం తమపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సృజనాత్మకత, నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు భవిష్యత్తులో మరింత అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ రాధా, ఏఎంసీ చైర్మన్ చిలుకల తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, చందుర్తి సర్పంచ్ పులి సత్యం, మండల విద్యాధికారి వినయ్ కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్లపై సర్వే షురూ!

16 గ్రామపంచాయతీల్లో 600 దరఖాస్తులు.

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అధికారుల క్షేత్రస్థాయి తనిఖీలు.



**నడిగూడెం, నేటిధాత్రి:** మండల వ్యాప్తంగా చేయూత పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులపై సర్వే ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. మండలంలోని 16 గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 600 దరఖాస్తులు ఉన్నట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. గ్రామాల వారీగా ఎంపిక చేసిన అధికారులు లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.మండల కేంద్రం నడిగూడెంలో చేయూత పింఛన్ల సర్వేను వ్యవసాయ అధికారి గోలిమన్సూర్ చేపట్టారు. మండల కేంద్రంలో మొత్తం 74 దరఖాస్తులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అర్హతలను పరిశీలించి, లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.సర్వే సమయంలో లబ్ధిదారులు తమ ఇళ్ల వద్ద అందుబాటులో ఉండాలని, అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు. అధికారులు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను పరిశీలించి, అర్హతలను నిర్ధారించిన అనంతరం వివరాలను పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమా, లబ్ధిదారురాలు శతకోటి సైదమ్మ, తంగేళ్ల లక్ష్మి, శతకోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన కొనసాగుతుంది



**నడిగూడెం, నేటిధాత్రి:** తెలంగాణలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు.నడిగూడ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యం పెట్టుకొని సామాజిక న్యాయ సాధనే ద్యేయంగా ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అత్యధిక నిధులు కేటాయిస్తూ.అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనీషా, పోలేబోయిన విజయ,గుండు మహేందర్ ప్రసాద్,కాసాని మాధవి మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు సవిత, కొండలమ్మ,శకుంతల,స్వర్ణ కుమారి,కవిత,ఆశా కార్యకర్తలు లక్ష్మీ,శ్రీలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,వివో లావణ్య,లైన్ మెన్ వేణుగోపాల్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ వంశి,గ్రామస్తులు పాతకోట్ల శ్రీనివాస్,శ్రీరాముల శ్రీనివాస్,శ్రీరాముల ఈశ్వర్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల కోసం సర్టిఫికెట్లు నిలిపివేయడం సరికాదు

మహర్షి కళాశాల యాజమాన్యం వెంటనే టీసీలు ఇవ్వాలి

ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి



**ములుగు, నేటిధాత్రి:** మహర్షి డిగ్రీ కళాశాల మూసివేయడంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల టీసీలు,విద్యా సర్టిఫికెట్లను ఫీజుల పేరుతో నిలిపివేస్తున్నారని ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి ఆరోపించారు. ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని యాజమాన్యం చెబుతుండటంతో విద్యార్థులు ఫైనల్ ఇయర్ అడ్మిషన్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే టీసీలు,సర్టిఫికెట్లు అందజేయాలని రఘుపతి డిమాండ్ చేశారు.





# నిశ్శబ్ద పని వీరుడు


# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## ఆర్భాటాలకు తావివ్వని మాజీ యుద్ధ పైలట్




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి






హైదరాబాద్, నేటిధాత్రి: రాజకీయాల్లో ప్రచార ఆర్భాటాలు, పబ్లిసిటీ స్టంట్లు సర్వసాధారణం అయిన నేటి రోజుల్లో.. ఎటువంటి హడావుడి లేకుండా, నిశ్శబ్దంగా ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా దూసుకుపో తున్నారు తెలంగాణ సాగునీటి, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారత వైమానిక దళంలో దేశ సరిహద్దులను కాపాడే మిగ్ యుద్ధ విమాన పైలట్‌గా పనిచేసిన ఆయన, నాటి సైనిక క్రమశిక్షణ, సమయపాలన, నిజాయతీ, మరియు నిబద్ధతను నేడు ప్రజా పరిపాలనలో అక్షరాలా అమలు చేస్తున్నారు. కేవలం సచివాలయానికో లేదా హైదరాబాద్‌లోని ఉన్నత స్థాయి సమీక్షలకో పరిమితం కాకుండా, తన ఉమ్మడి నల్గండ జిల్లా నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భరోసానిచ్చేందుకు ఆయన నడుం బిగించారు. నగరాల్లోని కార్పొరేట్ ఉద్యోగ అవకాశాలను నేరుగా గ్రామీణ యువత ముంగిటకే తెస్తూ ఆయన నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒక నిశ్శబ్ద ఉపాధి విప్లవానికి తెరలేపాయి. ఒకవైపు పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను గడువులోగా పూర్తి చేస్తూ రైతాంగానికి అండగా నిలుస్తూనే, మరోవైపు యువతకు ఉపాధి కల్పిస్తూ ఎటువంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా నిరంతరం పనిచేసుకుపోతున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సమర్థవంతమైన రాజకీయ ప్రస్థానంపై ప్రత్యేక కథనం..

తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఉమ్మడి నల్గండ జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నిర్వహిస్తు న్న మెగా జాబ్ మేళాలు అభినందనీయం. నిరుద్యోగుల పట్ల ఆయన చూపిస్తున్న చొరవ, నియోజకవర్గాల అభివఅద్ధిపై ఆయనకున్న నిబద్ధతకు ఇవి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోదాడలో సెప్టెంబర్ 19న మెగా జాబ్ మేళామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో సెప్టెంబర్ 19 శనివారం రోజున కోదాడలోని సి.సి. రెడ్డి కాన్వెంట్ (స్కూల్) ప్రాంగణంలో భారీ మెగా జాబ్ మేళాకు ఏ ర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మెగా జాబ్ మేళా 2026 కోసం దాదాపు 250 నుండి 300 ప్రముఖ కంపెనీలను ఆహ్వానించారు. ఐటీ, ఫార్మా, మ్యానుఫ్యాక్చరింగ్, బ్యాంకింగ్, మరియు సర్వీస్ రంగాలకు చెందిన అగ్రశ్రేణి కంపెనీలు పాల్గంటున్నాయి. హైదరాబాద్, బెంగళూరు వంటి ఐటీ హబ్‌ల నుండి ప్రముఖ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, బిజినెస్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ (బీపీఓ), మరియు టెక్నికల్ సపోర్ట్ కంపెనీలు పాల్గంటున్నాయి. అపోలో వంటి దేశీయ అగ్రశ్రేణి హెల్త్‌కేర్ నెట్‌వర్క్లు, ప్రముఖ ఫార్మాస్యూటికల్ మరియు బయోటెక్నాలజీ రీసెర్చ్ సంస్థలు. ఉమ్మడి న ల్గండ జిల్లా చుట్టుపక్కల ఉన్న ప్రధాన ఇండస్ట్రియల్ కారిడార్ కంపెనీలు, ఎలక్ట్రానిక్స్ మరియుఆటోమొబైల్ విడిభాగాల తయారీ సంస్థలు. లీడింగ్ ప్రైవేట్ రంగానికి చెందిన బ్యాంకులు, ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ ప్రొవైడర్స్. ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీలు, దేశీయ ఈ-కామర్స్ నెట్‌వర్క్లు, రిటైల్ చైన్ మేనేజ్‌మెంట్ సంస్థలు ఈ జాబ్? మేళాలో పాల్గంటున్నాయి. కోదాడ, హుజూర్‌నగర్‌తో పాటు సూర్యాపేట, ఉమ్మడి నల్గండ, మరియు పొరుగున ఉన్న ఖమ్మం జిల్లాల నిరుద్యోగ యువతకు ఈ మేళా ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ మరియు ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులందరికీ వారి అర్హతలకు తగ్గ ఉద్యోగాలు లభించేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించారు. నిరుద్యోగులకు కొండంత అండగా ఉత్తమ్ కుమార్ రెడ్డిగతంలోనూ హుజూర్‌నగర్ వేదికగా సింగరేణి కాలరీస్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవంతంగా జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మందికి ఉపాధి కల్పించారు. ప్రస్తుత కోదాడ జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రిజిస్ట్రేషన్లు, ఇంట ర్వ్యూలు, పార్కింగ్, మరియు ఉచిత భోజన వసతి కల్పించాలని స్వయంగా మంత్రి అధికారుల ను ఆదేశించడం ఆయనకు ప్రజలపై ఉన్న బాధ్యతను చాటుతోంది. కేవలం మౌలిక సదుపాయాల కల్పనకే పరిమితం కాకుండా, యువత భవిష్యత్తుకు భరోసానిస్తూ నిరంతరం జాబ్ మేళాలు నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సేవలు ఉమ్మడి నల్గండ జిల్లా వ్యాప్తంగా సర్వ త్రా హర్షం వ్యక్తమవుతోంది. నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

### గతంలో విజయవంతంగా జాబ్ మేళాలు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతఅత్వంలో గతంలో హుజూర్‌నగర్ వేదికగా నిర్వహించిన మెగా జాబ్ మేళా గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో ఒక చారిత్రాత్మక విజయంగా నిలిచింది. రాష్ట్రంలోనే అత్యంత భారీ స్థాయిలో జరిగిన గ్రామీణ ఉపాధి మేళాగా ఇదిగుర్తింపు పొందింది. హుజూర్‌నగర్ జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుండి అపూర్వ స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40వేల మందికి పైగా యువత ఆన్‌లైన్ ద్వారా తమ పేర్ల ను నమోదు చేసుకున్నారు. రెండు రోజుల పాటు సాగిన ఈ మేళాలో 20,500 మందికి పైగా అభ్యర్థులు ప్రత్యక్షంగా ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అభ్యర్థుల తాకిడి ఎక్కువగా ఉండటంతో ఈ మేళాను రెండు రోజుల పాటు పొడిగించాల్సివచ్చింది. ఐటీ, ఫార్మా, ఈ-కామర్స్, మ్యాను ఫ్యాక్చరింగ్, బిజినెస్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ (బీపీఓ), బయోటెక్నాలజీ వంటి వివిధ రంగాలకుచెందిన 275కు పైగా ప్రముఖ స్థానిక, జాతీయ కంపెనీలు ఈ మేళాలో పాల్గన్నాయి. ముఖాముఖి ఇంటర్వ్యూల అనంతరం దాదాపు 3,000 నుండి 4,500 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు, ఆఫర్ లెటర్లు పొందారు. ఈ మెగా జాబ్ మేళాను పరిశ్రమలశాఖకు చెందిన తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ (డీఈఈటీ) మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) సం యుక్త సహకారంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. వేల సంఖ్యలో తరలివచ్చిన అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగరేణి సంస్థ, స్థానిక యంత్రాంగం ఆధ్వర్యంలో ఉచిత భోజనం, తాగునీరు, రవాణా, మరియు పార్కింగ్ వసతులను పకడ్బందీగా ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుని, నైపుణ్యాలు ఉండి కూడా అవకాశాలు రాని యువతకు ఐటీమరియు కార్పొరేట్ రంగ సంస్థలను నేరుగా వారి ప్రాంతానికే రప్పించి ఉద్యోగాలు కల్పించాలనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సంకల్పానికి ఈ హుజూర్‌నగర్ జాబ్ మేళా ఒక విజయ వంతమైన ఉదాహరణగా నిలిచింది.

### జాబ్ మేళాల నిర్వహణ ఆలోచన నేపథ్యం

ఉత్తమ్ కుమార్ రెడ్డి కి గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి మెగా జాబ్ మేళాలు నిర్వహించాలనే ఆలోచన రావడానికి వెనుక గ్రామీణ నిరుద్యోగ యువత పడుతున్న ఇబ్బందులు, సామాజిక బాధ్యత మరియు బలమైన రాజకీయ-సామాజిక కోణాలు ఉన్నాయి. నగరాల్లో ఉండే యువతకు పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలు, ఐటీ సంస్థలు సులభంగా అందుబాటులో ఉంటాయి. కానీ, గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల యువతకు సరైన అవగాహన, ఇంగ్లీష్ మీడియం విద్య లోపించడం వల్ల నగరాలకు వెళ్లి ఉద్యోగాలు సాధించడం కష్టంగా మారుతోందని ఆయన గు ర్తించారు. "గ్రామీణ యువత కార్పొరేట్ కంపెనీల దాకా వెళ్లలేనప్పుడు, కంపెనీలనే నేరుగా గ్రామీణ యువత వద్దకు తీసుకురావాలి" అనే ఆలోచనతో ఈ మేళాలకు శ్రీకారం చుట్టారు. చదు వుకున్న నిరుద్యోగ యువతకు మరియు ఉద్యోగాలు ఇవ్వాలనుకునే ప్రైవేట్ పరిశ్రమల అవసరాలకు మధ్య సరైన వేదిక లేదని ఆయన భావించారు. పరిశ్రమల డిమాండ్‌ను, గ్రామీణ యువత ప్రతిభను ఒకే చోట కలిపి, ఒకే రోజున వందలాది కంపెనీలతో ఇంటర్వ్యూలు జరిపించేలా ఒ కే ఉమ్మడి వేదికను సఅష్టించడమే ఆయన ప్రధాన ఆలోచన. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల స్థానిక కాంగ్రెస్ నాయకులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలతో ఆయన నిరంత రం జరిపే చర్చల్లో.. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవస రం చాలా ఉందని వారు మంత్రి దఅష్టికి తీసుకువచ్చారు. ప్రజా ప్రతినిధిగా యువత భవిష్యత్తు కు భరోసా ఇవ్వడం తన బాధ్యతగా ఆయన భావించారు. ఎంతో కష్టపడి, అప్పులు చేసి పిల్లలనుచదివించిన మధ్యతరగతి, పేద కుటుంబాలకు (ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు) ఉద్యోగం ద్వారా త్వరితగతిన ఆర్థిక భరోసా కల్పించాలనేది ఆయన సంకల్పం. ఈ ఉద్యోగ మేళాలు కేవలం రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లు మాత్రమే కావని, ఉన్నత చదువుల కోసం పెట్టుబడి పెట్టిన ఎన్నో పేద కుటుంబాల్లో ఆశలు నింపే ఒక సామాజిక యజ్ఞమని ఆయన పేర్కొన్నారు. ని రుద్యోగ సమస్య అనేది ఒకే ఒక్క మేళాతో లేదా రాత్రికి రాత్రే తీరేది కాదని, దీనికి నిరంతరాయంగా, ఒక వ్యవస్థీకఅత పద్ధతిలో ప్రయత్నాలు జరగాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి నమ్ముతారు. అం దుకే హుజూర్‌నగర్‌లో సాధించిన విజయంతో ఆగిపోకుండా, ఇప్పుడు కోదాడలో అంతకంటే పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని విస్తరించారు. యువతకు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా ప్రైవేట్ రంగంలో ఉన్న అపారమైన అవకాశాలను వారి ముంగిటకే తెచ్చి నైపుణ్యాల అనుసంధానంతో ఉపాధి కల్పించాలనే ఉదాత్తమైన ఆలోచనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఈ మెగా జాబ్ మేళాల నిర్వహణ వైపు నడిపించింది.

### పెండింగ్ ప్రాజెక్టుల పరుగులు

వైమానిక దళంలో మిగ్-21, మిగ్-23 యుద్ధ విమానాల పైలట్‌గా దేశ సరిహద్దుల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సేవలు అందించారు. ఒక ఫైటర్ పైలట్‌కు ఉండాల్సిన అత్యున్నత స్థాయి క్రమశిక్షణ, సమయపాలన, నిజాయతీ, మరియు నిబద్ధత ఆయన రాజకీయ జీవితంలో, ముఖ్యంగా మంత్రి పదవిని నిర్వహించడంలో స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. యుద్ధ విమానాన్ని నడిపేటప్పు డు ప్రతి సెకను ఎంత కీలకమో, ప్రాజెక్టుల పూర్తిలోనూ అంతే కచ్చితత్వాన్ని ఆయన ప్రదర్శిస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై వ్యూహాత్మక గడువులు విధించి పనులను పరుగులు పెట్టిస్తున్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, మరియు కోయిల్ సాగర్ వంటి దీర్ఘకాలిక పెండింగ్ ప్రాజెక్టులను నూటికి నూరుశాతం పూర్తి చేయడానికి మార్చి 2026 నాటికి కచ్చితమైన గడువు విధించినప్పటికీ, భూసేకరణ పునరావాస కార్యక్రమాలు , కాంట్రాక్టర్ల పనితీరులో ఉన్న కొన్ని సాంకేతిక అడ్డంకుల కారణంగా ఆ సమయానికి పనులు పూర్తిగా ముగియలేదు. ఇటీవల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన ఉన్నత స్థాయి సమీక్షల్లో ఈ ప్రాజెక్టుల పురోగతికి కొత్త కాలపరిమితులు విధించారు. మార్చి 2026 నాటికి పూర్తి కావాల్సిన ప్రాజెక్టులలో మిగిలిపోయిన పనులను వేగవంతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిపనులను పరుగులు పెట్టిస్తోంది. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో పంపింగ్ స్టేషన్ల మరమ్మతులు, పునరావాస పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పరిధి లోని అన్ని మోటార్లను అందుబాటులోకి తెచ్చి, దీనిని జూన్ 2027 నాటికి (కొన్ని పంపింగ్ స్టేషన్లు మార్చి 2027 నాటికి) పూర్తిస్థాయిలో ఆపరేషనల్‌గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ?909 కోట్లు కేటాయించింది. జవహర్ నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా అదనంగా మరో 58,000 ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యం. దీని పెండింగ్ పనుల కోసం ?252 కోట్లు కేటాయించి, భూసేకరణను వేగవంతం చేస్తున్నారు. రాజీవ్ భీమా ప్రాజెక్టు పనుల కోసం ?200 కోట్లు కేటాయించారు. మిగిలిపోయిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన ముగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కోసం ?185 కోట్లు కేటాయించి పనులు జరుపుతున్నారు. భూసేకరణ ముగింపు దశకు చేరుకుంది. భూసేకరణ కోసం భారీ నిధుల విడుదలమార్చి 2026 నాటికి పనులు పూర్తి కాకపోవడానికి ప్రధాన కారణం భూసేకరణ ఆలస్యం కావడమేనని గుర్తించిన ప్రభుత్వం, పాలమూరు ప్రాంత సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ క్లియరెన్స్ కోసం ఏకంగా ?5,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ఆమోదించిం ది. ఇప్పటికే దీనికి సంబంధించిన నిధుల పంపిణీ జిల్లాల వారీగా మిషన్ మోడ్‌లో అమలవుతోంది.

### పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టు కుని నిరంతర క్షేత్రస్థాయి సమీక్షలు జరుపుతున్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి సంబంధించి నా ర్లాపూర్, ఏదుల, వట్టెం, కరివెన రిజర్వాయర్లలో 50 టిఎంసిల నీటిని నిల్వ చేసే పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మెయిన్ ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులను డి సెంబర్ 2026 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కఠిన ఆదేశాలు జారీ చేశారు. మొత్తం ప్రాజెక్టును డిస్ట్రిబ్యూషన్ కెనాల్ నెట్‌వర్క్‌తో సహా డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేసి పాలమూరు రైతాంగానికి అంకితం చేయనున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఈ ప్రాజెక్టుల పురోగతిని ప్రతి నెలా పర్యవేక్షిస్తూ, పనితీరు సరిగ్గా లేని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలుతీసుకుంటూ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 26 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బఅహత్తర లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు

### దేవాదుల ప్రాజెక్టు

సుమారు 6 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే ఈ ప్రాజెక్టును రాబోయే రెండేళ్లలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేలా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతఅత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్‌గా గుర్తించి దీనిని ఫాస్ట్ ట్రాక్ లోకి మార్చింది. సుమారు రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్‌ను రాబోయే ఒకటి లేదా ఒకటిన్నర సంవత్సరంలో (డిసెంబర్ 2027 నాటికి) పూర్తిస్థాయిలో ముగించాలని కచ్చితమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటివరకు దాదాపు 87.70% నుండి 91% వరకు పనులు పూర్తయ్యాయి. మిగిలిపోయిన పనులను వేగవంతం చేయడానికి, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడానికి ఇటీవల ప్రభుత్వం ?194 కోట్ల నిధులను తక్షణమే విడుదల చే సింది. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి ప్రకటించిన ?6వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీలోభాగమైన నిధులను దేవాదుల అడ్డంకులను తొలగించడానికి ఉపయోగిస్తున్నారు. రాష్ట్రంలో వర్షపాత లోటును అధిగమించడానికి మరియు రైతులకు సాగునీటి కొరత లేకుండా చూడటానికి దేవాదులలోని అందుబాటులో ఉన్న పంపులను 24 గంటల పాటు రన్ చేయాలని మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి ఇంజనీర్లను ఆదేశించారు. గోదావరి నుంచి గరిష్ఠంగా 38.16 టిఎంసిల నీటిని తరలించడమే దీని లక్ష్యం. మిగిలిపోయిన పనులలో ప్రధానంగా కాల్వల లైనింగ్, డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్, భూసేకరణ , మరియు అటవీ శాఖ అనుమతులు ఉన్నాయి. భూములు కోల్పోతున్న రైతులకు ఎలాంటి ఆలస్యం లేకుండా నేరుగా పరిహారం అందేలా రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్లకు కఠిన ఆదేశాలిచ్చారు. దేవాదుల ఫేజ్-6 పనులను డిసెంబర్ 2028 నాటికి పూర్తి చేసి, తద్వారా సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి ని యోజకవర్గానికి గోదావరి జలాలను అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ పూర్తిగా అందుబాటులోకి వస్తే హనుమకొండ, వరంగల్, కరీంనగర్, జనగామ, యాదాద్రి-భువనగిరి, సూర్యాపేట, సిద్దిపేట, మేడ్చల్-మల్కాజ్‌గిరి, ములుగు, మరియు జయశంకర్ భూపాలపల్లి వంటి సుమారు 10 జిల్లాల్లోని 5.57 లక్షల నుండి 6 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరమైన సాగునీరు మరియు వందలాది గ్రామాలకు తాగునీరు అందుతుంది.

### క్రమశిక్షణ...జవాబుదారీతనం

మిలిటరీ తరహా క్రమశిక్షణను శాఖా పరమైన సమీక్షల్లో అమలు చేస్తూ, అలసత్వాన్ని ఏమా త్రం సహించని "జీరో టాలరెన్స్" విధానాన్ని అవలంబిస్తున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు, ఇంజనీర్లు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, తమకు కేటాయించిన పోస్టింగ్ లొకేషన్లలోనే నివసిస్తూ బాధ్యతలు నిర్వహించాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై బదిలీలతో సరిపెట్టకుండా, సస్పెన్షన్ వేటు వేస్తూ శాఖలో కఠినమైన జవాబుదారీతనాన్ని తీసుకొచ్చారు (ఉదాహరణకు ఈఈ లక్ష్మణ్ సస్పెన్షన్). ప్రజాధనం వఅథా కాకుండా, "ప్రతి రూపాయి పొలాల్లో పారే నీరుగా మారాలి" అనే నినాదంతో పారదర్శకమైన బడ్జెట్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారు. నీటిపారుదల శాఖలో పనుల కోసం కేటాయించిన రూ. 10,820 కోట్ల మూలధన వ్యయాన్ని అత్యంత పారదర్శకంగా, గరిష్ఠ కొత్త ఆయకట్టును సఅష్టించడానికి మాత్రమే వినియోగించేలా కఠిన నిబంధనలు పెట్టారు.

### ధాన్యం సేకరణలో రికార్డు ఫలితాలు

రైతాంగ సంక్షేమం మరియు పౌరసరఫరాల శాఖలో రైతుల నుంచి ధాన్యం సేకరించడంలో రికార్డు స్థాయి పురోగతి సాధించి తన నిబద్ధతను చాటుకున్నారు. తెలంగాణ చరిత్రలోనే ఒకే వ్యవసాయ సంవత్సరంలో ఖరీఫ్‌లో 153.5 ఎల్ఎమ్‌టి , రబీలో 127 ఎల్ఎమ్‌టి చొప్పున మొత్తం 280 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డు స్థాయి ధాన్యం ఉత్పత్తి సాధించడంలో ఆయన సమర్థవంతమైన ప్రణాళికలు విజయవంతమయ్యాయి. రైతులకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించే ప్రక్రియను క్రమబద్ధీకరించారు. రికార్డు స్థాయి ఇన్-ఫ్లోలు వచ్చినప్పుడు ఐఏఎఫ్ కంట్రోల్ రూమ్ తరహాలో ఇంజనీర్లతో నిరంతర కాన్ఫరెన్సులు నిర్వహిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 34,740 చెరువులలో 12,023 పైగా చెరువులు సురక్షితంగా నిండేలా, మిగిలిన 9,100 చెరువులను 75-100% సామర్థ్యంతో నిర్వహించేలా వరద నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించారు. ఈ విధంగా, యుద్ధ విమాన పైలట్‌గా సరిహద్దుల్లో శత్రువులను ఎదుర్కొన్న నాటి వ్యూహాత్మక ఆలోచనలు, క్రమశిక్షణను నేడు ప్రజాప్రతినిధిగా, మంత్రిగా తెలంగాణ ప్రాజెక్టుల పునర్నిర్మాణానికి, రైతాంగ సంక్షేమానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంకితం చేస్తున్నారు.

### నిశ్శబ్దంగా పనిచేసుకుపోయే తీరు

రాజకీయాల్లో చాలామంది నేతలు చిన్న పని చేసినా సోషల్ మీడియా, పత్రికల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం చూస్తుంటాం. కానీ, మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శైలి దీనికి పూర్తిగా భిన్నం. భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా పనిచేసిన ఆయన, యుద్ధ విమానాన్ని నడిపేటప్పుడు ఉండే వ్యూహాత్మక నిశ్శబ్దాన్ని, క్రమశిక్షణను తన రాజకీయ, పరిపాలనా శైలి లోనూ కొనసాగిస్తున్నారు. ఎటువంటి ప్రచార ఆర్భాటాలు, అనవసర హడావుడి లేకుండా, కేవ లం తను నమ్మిన పనిని నిశ్శబ్దంగా చేసుకుంటూ పోవడం ఆయన ప్రత్యేకత. చాలామంది మంత్రులు నిరంతరం కెమెరాల ముందు ఉంటూ, ప్రెస్ మీట్‌లతో హడావుడి చేస్తుంటారు. కానీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం సమీక్షలు, క్షేత్రస్థాయి పరిశీలనలు, ఫైళ్ల క్లియరెన్స్‌లపైనే ఎక్కువ సమయం గడుపుతారు. ఆయన పబ్లిసిటీ కోసం కాకుండా, ప్రాజెక్టుల పురోగతి కోసం అధికారులతో సుదీర్ఘంగా, నిశ్శబ్దంగా సమావేశాలు నిర్వహిస్తారు. దేవాదుల ప్రాజెక్టును ఫాస్ట్ ట్రాక్‌లోకి తీసుకురావడం లేదా మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయించడం వెనుక ఆయన అంతర్గతంగా చేసిన కఠోర శ్రమ ఉందే తప్ప, ఎక్కడా రాజకీయ విమర్శలు లేదా ప్రచార ఆర్భాటాలు కనిపించవు. తెలంగాణ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా దాదాపు 280 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డు స్థాయి ధాన్యం సేకరణ జరగడం వెనుక పౌరసరఫరాల శాఖ మంత్రిగాఆయన చేసిన పకడ్బందీ ప్లానింగ్ ఉంది. మిల్లుల వద్ద తరుగు పేరిట రైతులను మోసం చేయ కుండా చూడటం, మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ సజావుగా అందేలా వ్యవస్థను నిర్మించడం వంటివి ఆయన ఎలాంటి ప్రచార హోరు లేకుండా పూర్తి చేశారు. "పని మాట్లాడాలి కానీ, మనిషి కాదు" అనే సిద్ధాంతాన్ని ఆయన నమ్ముతారు. యువత కోసం ఉద్యోగ మేళాలుహుజూర్‌నగర్, కోదాడల్లో వేలాది మంది గ్రామీణ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఆయన మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలను ఒక రాజకీయ సభలా కాకుండా, నిరుద్యోగులకు ఉపయోగపడే ఒక ఉపాధి యజ్ఞంలా నిర్వహిస్తున్నారు. కార్పొరేట్ కంపెనీలను నేరుగా గ్రామాలకు రప్పించి, యువతకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తూ పెద్ద ఎత్తున నిశ్శబ్ద విప్లవానికి తెరలేపారు. రాజకీయాల్లో ప్రతిపక్షాల విమర్శలపై స్పందిస్తూ సమయం వఅథా చేసుకో కుండా, తన శాఖలైన నీటిపారుదల మరియు పౌరసరఫరాల పైనే ఆయన పూర్తి దఅష్టి పెట్టా రు. వివాదాలకు ఆమడదూరంలో ఉంటూ, సీనియర్ మంత్రిగా ప్రభుత్వంపై సానుకూల ముద్ర వేయడంలో ఆయన విజయం సాధించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ నిశ్శబ్ద పరిపాలనా శైలి, నిజాయతీతో కూడిన పనితనం తెలంగాణా రైతాంగానికి, నిరుద్యోగ యువతకు ఎంతో మేలు చేకూరుస్తోంది. ప్రజాస్వామ్యంలో ప్రచార ఆర్భాటాల కంటే ప్రజా సంక్షేమమే ముఖ్యమని ఆయన తన నడవడిక ద్వారా నిరూపిస్తున్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999